ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 18 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 161 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 06:00 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

**కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్**

న్యూఢిల్లీ,అక్టోబర్17(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు.

మిగతా 2లో..

## రామగుండంకు మహర్దశ

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి మోక్షం

కరీంనగర్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలోనే రుడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్కాన్ సింగ్ ప్రజలకు ఇచ్చిన

మిగతా 2లో..

# పౌరసత్వ చట్టం సెక్షన్6ఏ రాజ్యాంగబద్ధమే

### సమర్థించిన సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ,అక్టోబర్17(ప్రజాజ్యోతి): పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఏ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోమిశ్రా ధర్మాసనం 4:1 మెజారిటీతో రాజ్యాంగ బద్ధతను సమర్థిస్తూ గురువారం తీర్పును వెలువరించింది. అయితే, న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్దివాలా మాత్రమే రాజ్యాంగ విరుద్ధమంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. విదేశీయులను భారత పౌరులుగా గుర్తించినా.. పదేళ్ల వరకు ఓటేసే హక్కు ఉండదన్నారు. బంగ్లాదేశ్ నుంచి శరణార్థుల రాక అసోం జనాభా

మిగతా 2లో..

## అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం

**హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, చంద్రబాబు**

చండీగఢ్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ , ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్,

మిగతా 2లో..



- మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం
- మూడు నెలలు కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల అక్కడ ఉంటారా?
- వారికి సకల సౌకర్యాలు కలిగించి ఉంచుతాం
- పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సిఎం రేవంత్
- రాడార్ కేంద్రంపైనా రాజకీయమా
- దేశ రక్షణపై ఇంతటి దౌర్భాగ్యపు మాటలా
- కేటీఆర్ తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్

కొమురం భీమ్, వాల్మీకిలకు

## సిఎం రేవంత్ నివాళి

# మూసీ నదికి పునరుజ్జీవం..

### మూసీ సుందరీకరణ కాదు

**తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.**



హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేములఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో

మిగతా 2లో..

## రేవంత్‌వి తేనెపూసిన మాటలు

మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిందే

మందకృష్ణ మాదిగ హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): మరో ఉద్యమానికి మాదిగ, ఉపకులాలు సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలుచేసే విషయంలో రాష్ట్రం ముందుంటుందని సీఎం అన్నారని గుర్తుచేశారు. కానీ అమలు విషయంలో జాప్యం చేస్తున్నారని చెప్పారు. 'ఎస్సీ వర్గీకరణ అమలులో ఎందుకు జాప్యం చేస్తున్నారు?

మిగతా 2లో..

## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి.
టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా

మిగతా 2లో..

## టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత

మెటాలో భారీగా ఉద్యోగుల తొలగింపు

న్యూఢిల్లీ,అక్టోబర్17(ప్రజాజ్యోతి): టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

మిగతా 12లో..

## రైల్ రిజర్వేషన్ కాలవ్యవధిలో మార్పులు

**120రోజుల నుంచి 60రోజులకు కుదింపు**

**నవంబర్ ఒకటో తేది నుంచి అమలు**

న్యూఢిల్లీ,అక్టోబర్17(ప్రజాజ్యోతి): టికెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా.. దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ నిబంధనల్లో

మిగతా 12లో..

# బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వపార్టీ

### తెలంగాణకోసం కొట్లాడేది కేవలం మన పార్టీయే

### ఇది కేసిఆర్, కేటీఆర్‌దో కాదు.. తెలంగాణ ప్రజలది

- కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది
- బిజెపి మత రాజకీయాలు చేస్తోంది
- బిఆర్ఎస్‌వి సమావేశంలో కేటీఆర్ విమర్శలు
- అయినను పోయిరావలెను హస్తినకు..
- రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ సెటైర్లు
- దేశం గర్వించదగ్గ గిరిజన వీరుడు
- కొమురం భీం 84వ వర్ధంతికి కేటీఆర్ నివాళి

హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం.. ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు.

మిగతా 2లో..



## జీవో నెంబర్ 29ని రద్దుచేయాలి

**మళ్లీ ప్రిలిమ్స్ నుంచి పరీక్షల ప్రక్రియ**

**పాత జీవో ప్రకారమే ఎగ్జామ్ జరపాలని అభ్యర్థన**

**పిసిసి చీఫ్, కేటీఆర్‌లతో విడివిడిగా అభ్యర్థుల భేటీ**



హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): తెలంగాణలో గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల వివాదం ముదురుతోంది. మెయిన్స్ వాయిదా వేయాలంటూ అభ్యర్థుల ఆందోళనతో నగరంలో వాతావరణం హీటెక్కింది. అటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కీలక నేతలతో అభ్యర్థులతో భేటీ కావడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. గ్రూప-1 అభ్యర్థులు అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ నేతలను కలవడం చర్చనీయాంశంగా మారింది. గాంధీ భవన్ లో గ్రూప్-1 అభ్యర్థులతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల డిమాండ్లను

మిగతా 2లో..

### 23న రాష్ట్ర మంత్రివర్గం

# సమావేశం

### కీలక అంశాలను చర్చించనున్న కేబినేట్

హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): ఈ నెల 23వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది.ఆ రోజు సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించనుంది.



హైడ్రా ఆర్డినెన్సుకు చట్టబద్ధత, రెవెన్యూ చట్టం, మూసీ బాధితులకు న్యాయం చేసే అంశం, వరద నష్టం, రైతు భరోసా అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆయా శాఖల నుంచి వివరాలు సిద్ధం చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ నెలాఖరున అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో హైడ్రాపై జోరుగా చర్చ సాగుతోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు, చెరువులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చేస్తూ హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. పేదలు ఇళ్లు కోల్పోతున్నారంటూ ప్రతిపక్ష నేతలు హైడ్రాపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అయినా, ప్రభుత్వం ఈ విషయంపై వెనక్కు తగ్గడం లేదు. అటు, రాజకీయ ప్రకంపనల మధ్యే ప్రభుత్వం తాజాగా హైడ్రాకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ వరకూ ఉన్న 27 పురపాలికల్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, విపత్తు నిర్వహణకు అవసరమైన అధికారాలను కట్టబెట్టింది. ఈ ఆదేశాలతో జీహెచ్ఎంసీకి చెందిన రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ బాడీలు, బహిరంగ ప్రదేశాలు, పబ్లిక్ పార్కులు వంటి ఆస్తులను ఆక్రమణకు గురి కాకుండా హైడ్రా రక్షించనుంది. 'జీహెచ్ఎంసీ చట్టం - 1955' కింద అవసరమైన అధికారాలను హైడ్రాకు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలి!

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేరుస్తామని అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు తగ్గట్లుగా అడుగులు వేయాలి. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న ఆకాంక్షలు త్వరగా నెరవేర్చాలి. ఇదే సందర్భంలో ఇక ఉచిత పథకాలను దరిచేరకుండా పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు,రూపాయికి కిలోబియ్యం, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు చెక్ పెట్టాలి. పంటలను పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధరలకు కొనడమే రైతులను ఆదుకోవడం అవుతుంది. వారికి సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం, పంటరుణాలను అందించడం,నీట వసతి కల్పించడం ప్రధాన ఎజెండా కావాలి. ఇవన్నీ కల్పించి పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల్లో ఆదుకునేలా ఉండాలి. చిన్ననీటి వనరులను అభివృద్ది చేయాలి. ఇలా చేస్తే వ్యవసాయంతో పాటు, అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇవి చేయకుండా నేలవిడిచి సాము చేయడం సరికాదు. అలాగే విద్యావైద్య రంగాలను కూడా గ్రామస్థాయి లో పటిష్టం చేయాలి. సాగు,తాగునీటి వనరులతో పాటు, పంటలు పండే భూములకు ఇక్కడ కొదువలేదు. పనిచేయడానికి జనం ఉన్నారు. వీటి ఎలా ఉపయోగించాలన్నది నేతల సమర్థత మీద ఆధారపడి ఉంది. పథకాలు, పందేరాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్లడం అసాధ్యం అని గుర్తించాలి. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వంలా అభూతకల్పనలు,భ్రమలు కల్పించడం మానుకోవాలి.అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయి. పంచాయితీలను పటిష్టం చేసి వాటి ద్వారానే గ్రామాల పురోభివృద్ధికి పాటుపడాలి. రాజ్యాంగం ఇచ్చి అధికారాలను పంచాయితీలకు దఖలు పర్చాలి. తెలంగాణ ప్రజల బతుకులు మారాలన్న ఏకైక లక్ష్యంతో పోరాటం చేసి సాకారం చేసుకున్న ప్రత్యేక తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి అయ్యాయి. నిజానికి ఇలాంటి చిన్న రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నా ప్రజల ఆకాంక్షలు తీరలేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పదేళ్లు కల్వంకుంట్ల కుటుంబం రాజభోగాలు అనుభవించింది. గడీల పాలన అందించింది. దీనిని నిందిస్తూ కాలయాపన చేయకుండా రేవంత్ సర్కార్ ముందుకు సాగాలి. అలాగే ఈ పదేళ్లలో తెలంగాణలో ఎవరి బతుకులు మారాయన్నది గమనిస్తే.. రాజకీయ పార్టీల్లో కొందరి బతుకులు మారాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతో ప్రజల బతుకులు అలాగే ఉన్నాయి. ఈ క్రమంలో పదేళ్ల పాలనపైనా, ప్రజల జీవన చిత్రంపైనా చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. రేవంత్ ప్రభుత్వం గత విధ్వంసాలను గుర్తించి ముందుకు సాగాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చర్చించాలి. మూసపద్ధతిలో కాకుండా నిర్మాణాత్మక వైఖరితో ముందుకు సాగితే సింగపూర్, మలేషియా లాంటి చిన్నచిన్న దేశాలను అధిమించవచ్చు. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న నినాదంలో ఏవీ సాకారం కాలేదు. గత ప్రభుత్వ తప్పిదాలను సమీక్షిం చుకుని ప్రజలు కోరుకుంటున్న విధంగా పాలన సాగించాలే కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయాలి. లేకుంటే..రాజకీయాల్లో ప్రజలు తమదైన రీతిలో బుద్ధి చెబుతారని గుర్తించాలి. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటు లోనూ.. పథకాలను అమలు చేయడంలోనూ.. అంతకు మించిన స్వార్థ ప్రణాళికతో కెసిఆర్ తొమ్మిదిన్నరేళ్లు పాలించారు. అందుకే ఆయన రాజకీయ జీవితం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా అప్రతిహతంగా కొనసాగింది. కానీ ప్రజలనే వారు ఎల్లవేళలా డేగకళ్లు పెట్టుకుని చూస్తుంటారని గమనించలేదు. ఇవాళ తెలంగాణ అమరవీరుల కోసం కన్నీరు కారుస్తానంటే ప్రజలు నమ్మరు. తవ్వినకొద్దీ అవినీతి పుట్టలు బయటపడుతున్నాయి. ఒక్కో పథకం తవ్వేకొద్దీ అవినీతే తప్ప ప్రజలకు మేలు చేసిన ఆనవాళ్లు కానరావడం లేదు. కాళేశ్వరంతో పాటు అనేక ప్రాజెక్టులను కట్టినట్లు చెప్పి అవినీతిని పారించారు. చెరువులను పునరుద్దరించి గొలుసుకట్టు చెరువులకు ప్రాణం పోసామని డొల్ల మాటలు ప్రచారం చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేసామని బుకాయించారు. హరితహారంతో పచ్చదనాన్ని పెంచామని చెప్పి పచ్చి అబద్దాలు చెప్పారు. అన్ని పథకాల్లో అవినీతి దాగివుందన్న సత్యం బయటకు రావడంతో ప్రజలతో పాటు ప్రపంచం కూడా విస్తుపోయింది.ప్రజలకు ఆదర్శ నేతగా నిలవాల్సిన కెసిఆర్ కేవలం తన కుటుంబం, తన బంధువుల కోసం స్వార్థ రాజకీయాలు చేసారని చెప్పడంలో సందేహం లేదు. ఓ రకంగా చెప్పాలంటే పదేళ్ల కెసిఆర్ పాలన అంతా గోబెల్స్ ప్రచారంతో సాగింది. ఇప్పుడు అధికారం కోల్పోవడంతో అదే పనిలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారు. నిత్యం ఏదో ఒక ఆరోపణతో తమ గత పాపాలను బయటకు రాకుండా చూస్తున్నారు.తెలంగాణలో కెసిఆర్‌ను మించిన విజినరీ నేత లేదని అప్పుడూ, ఇప్పుడూ భ్రమింప చేస్తున్నారు. కరిమింగిన వెలగ పండులా ఆయన విజినరీ అంతా లోపాలపుట్ట అని తేలింది. అనేక ఆశలు,ఆశయాలతో, అమరుల త్యాగాల తో పురుడుపోసుకున్న తెలంగాణను అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నా, స్వార్థమనే పథకంలో కొట్టుకు పోయాయి. ఈ క్రమంలో పదినెలల రేవంత్ ప్రభుత్వం ఆర్భాటాలకు, అనవసర ఖర్చుల కు, ఉచిత పథకాల జోలికి పోకుండా క్షేత్రస్థాయిలో సమస్యలపై దృష్టి సారించాలి. తెలంగాణ అభివృద్దిని మళ్లీ పట్టాలకు ఎక్కించాలి. తాము ఇచ్చిన గ్యారెంటీల పేరుతో కాలక్షేపం చేయకుండా గ్రామస్థాయిలో సమస్యలను ఆకలింపు చేసుకోవాలి. గ్రామాలను బలోపేతం చేసి అభివృద్ధి చేయాలి. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చామన్న ఘనత సాధించాలి. ఉద్యోగాల కల్పన, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, వ్యవసాయాన్ని బలోపతేం చేయడం వంటి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగించాలి.

# మూసీ నదికి పునరుజ్జీవం..

మొదటిపేజీ తరువాయి..

పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన ప్రయోజనాల కోసం పెట్టే ప్రాజెక్టును ఎలా అడ్డుకుంటామని ఆయన ప్రశ్నించారు. 12 లక్షల చెట్లు పోతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. వందలు, వేలల్లోనే చెట్లు పోతున్నాయని సీఎం చెప్పారు. ఆ చెట్లకు ఐదింతలు మొక్కలు నాటుతారని తెలిపారు.వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ కేంద్రానికి కేంద్ర మంత్రి రాజ్?నాథ్?సింగ్ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్ ను నేవీ ఇక్కడ నెలకొల్పుతోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికా దళం వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్?ను ఉ



కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు.

'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిందే బీఆర్ఎస్ అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వాళ్లు దిగిపోయే నాటికి అన్ని పర్మిషన్లు తీసుకున్నారని తెలిపారు. దేశ భద్రతను కూడా రాజకీయాలకు ముడిపెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. దేశ భద్రతను వ్యతిరేకిస్తే వాడు కసబ్ కంటే హీనుడు అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. లక్షల ఎకరాలు కాలుష్యం చేయాలని చూసిన వాళ్లు రాడార్ సెంటర్ గురించి మాట్లాడుతున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. దేశ పయోగిస్తుంది. నేవీ రాడార్?కు సంబంధించి దేశంలోనే ఇది రెండో స్టేషన్. తమిళనాడులోని తిరునెల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ ఇప్పటికే గుర్తించింది. 2010 నుంచి నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్ లు వచ్చినప్పటికీ.. గత ప్రభుత్వం భూముల కేటాయించలేదు. ఈ ఏడాది జనవరిలో కమోడోర్ కార్తీక్ శంకర, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అనంతరం వికారాబాద్ డీఎఫ్ వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1,174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయి.

కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. భీమ్ పోరాటాన్ని తలచుకున్నారు. కొమురం భీమ్ చిత్రపటానికి నివాలు అర్పించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు కూడా నివాళి అర్పించారు. అలాగే వాల్మీకి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. వాల్మీకి చిత్రపటానికి నివాలు అర్పించిన వారిలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్‌గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

## రామగుండంకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

హామిని నెరవేర్చేందుకు పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం రుడా ఏర్పాటుకు అంగీకరించినట్లు తెలిసింది. అధికారికంగా రుడా ఏర్పాటు ఉత్తర్వులు వెలువడితే రామగుండంకు మహర్దశ రానుంది. ఎన్నికల హామిని నెరవేర్చబోతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ను పారిశ్రామిక ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

## పౌరసత్వ చట్టం సెక్షన్‌6ఏ రాజ్యాంగబద్ధమే

మొదటిపేజీ తరువాయి..

సమతౌల్యతను తీవ్రంగా ప్రభావితం చేసిదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ రాష్ట్రంలోని అసలైన నివాసితుల రాజకీయ, సాంస్కృతిక హక్కులను ఉల్లంఘించిందని పిటిషన్లు ఆరోపించారు. విచారణ సందర్భంగా సీజేఐ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అసోం అకార్డ్ రాజకీయ పరిష్కారమని.. సెక్షన్-6ఎ అనేది చట్టబద్ధమైన మార్గమని పేర్కొన్నారు. నిబంధనలు రూపొందించేందుకు మెజార్టీతో కూడిన పార్లమెంట్‌కు ఆ శక్తి ఉందన్నారు. మానవీయ ఆందోళనలను పరిష్కరించడంతోపాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత సెక్షన్‌కు ఉందని.. ఇందులో కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదేనన్నారు. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసిందని. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని చెబుతోందని.. ఈ సెక్షన్ అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదని.. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదని సీజేఐ వ్యాఖ్యానించారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్6ఎ మేరకు 1966 జనవరి నుంచి 1971 మార్చి 25లోపు అసోంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ రూల్‌ని 1985లో అసోం అకార్డ్ తర్వాత తీసుకువచ్చారు. అసోంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించినవారితో కేంద్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ఇది. దీని చట్టబద్ధతపై అసోంలోని కొన్ని స్థానిక గ్రూపులు సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనతో పాటు రాజకీయ హక్కులను హరించడమేనని ఆయా గ్రూపులు వాదించాయి.

## అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగియడంతో పంచ్‌కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరిగింది. దీనికి పవన్ కళ్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ 48, కాంగ్రెస్ 37 సీట్లలో గెలుపొందాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసింది.

## జీవో నెంబర్ 29ని రద్దుచేయాలి

మొదటిపేజీ తరువాయి..

తెలుసుకున్నారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు కోరారు. పాత జీవో 55 ప్రకారం పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. పాత నోటిఫికేషన్ లో ఇచ్చిన 503 పోస్టులలో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దన్నారు.పెంచిన 60 పోస్ట్ ల్లో మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా 503 పోస్ట్ ల్లో60 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది). జీవో 29 , రిజర్వేషన్ల అంశాల్లో కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించి పరీక్షలు పెట్టాలనిమహేష్ ను కోరారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరి ప్రకారం పరీక్షలు ఉండాలని అన్నారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల అభ్యర్థన మేరకు ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. సాయంత్రం వరకు దీనిపై తగిన సమాచారం ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు కేటీఆర్ పై పీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా..? అంటూ కేటీఆర్ కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కేటీఆర్ ను విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో నే.. డీఎస్సీ.. వైద్యారోగ్యశాఖ లో ఉద్యోగాలు. గ్రూప్స్.. పోలీసు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మీరు ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేశారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ -1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు.

## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

## రేవంత్‌వి తేనెపూసిన మాటలు

మొదటిపేజీ తరువాయి..

మాదిగలపై రేవంత్‌వి తేనె పూసిన మాటలు. నమ్మించడంలో ఘనుడు.. మోసం చేయడంలో అంతకన్నా పెద్ద ఘనుడే. వర్గీకరణ అంశంపై సీఎం తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ఎస్సీ వర్గీకరణ విషయంలో పంజాబ్, తమిళనాడు తొలి వరసలో నిలిచాయి. ముందు అమలుచేస్తామన్న రేవంత్ మాటలకు విలువ లేకుండాపోయింది' అని మందకృష్ణ మాదిగ విమర్శించారు.

## బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వపార్టీ

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ. ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. ఈ పార్టీ మన తెలంగాణ ప్రజలది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్‌నే శత్రువుగా చూడాల్సిన అవసరం లేదు. తెలంగాణ సమాజానికి మరింత డేంజరస్ పార్టీ బీజేపీనే. మతాలను అడ్డంపెట్టుకుని, మతపరమైన రాజకీయాలు చేస్తూ.. దేవుడిని అడ్డుపెట్టుకుని పిల్లలను రెచ్చగొడుతున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి జిల్లాలో బీఆర్ఎస్వీ సమావేశాలు జరగాలి. మండలం, నియోజకవర్గం స్థాయిలో కమిటీలు వేసుకుందాం. సమర్థవంతమైన విద్యార్థి నాయకులు ఉన్నారు. వారిని జిల్లాలకు పంపుదాం. మండల కమిటీ, కాలేజీ కమిటీలను భర్తీ చేసి కొత్త నాయకత్వాన్ని ఎంకరేజ్ చేసుకుందాం. ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో క్రియాశీలక పాత్ర పోషించాలి. కేసులకు భయపడొద్దు.. లీగల్ సెల్‌ను బలోపేతం చేస్తున్నాం. విద్యార్థి నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్వీ లేని కాలేజీ ఉండొద్దు. విద్యార్థి నాయకులకు రాజకీయంగా అవకాశాలు ఇస్తాం. మున్సిపల్ ఛైర్మన్లు, జడ్పీ ఛైర్మన్లు ఇతర పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కామెంట్స్ చేశారు. పైసా పనిలేదు-రాష్ట్రానికి రూపాయి లాభం లేదు.. 10నెలలు - 25 సార్లు - 50 రోజులు.. పోను 25 సార్లు, రాను 25 సార్లు, నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్ జూబ్లీ కూడా చేస్తివి. తట్టా మట్టి తీసింది లేదు.. కొత్తగా చేసింది అసలే లేదు..

**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X @SCRailwayindia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

**ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)**

PUB/1036

దిగువ పనుల కొరకు భారత రష్ట్రపతి తరఫున, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

**క్ర.సం.:** 01 **NIT No.:** C/E.29/TRD/SC/31/2024-25 **టెండరు నం:** C/E.29/ TRD/SC/31/2024-25 తేది: 07.10.2024 **పని పేరు:** "SC డివిజన్: 1. WD-SC : TRR(P)---0.88KMs SC-KZJ : TRR (P) ---4.839KMs: ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 2.(a) SC-KZJ: CTR(S)--2.818KMs; (b) WD-SC : TRR(S)--1.851KMs; (c) SC KZJ : TRR(S)--3.018KMs; (d) SNF-MLY : CTR(S)--0.79KMs: ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 3.(a) SC-KZJ : TBR --2.481KMs; (b) SC-KZJ : TBR -@ 45&46@ 128KMs; (c) SC-KZJ :TFR --28.873KMs; (d) WD SC : TFR --- 1.171KMs ; (e) SNF-MLY : TFR --- 9.314KMs : ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 4.SC-KZJ సెక్షన్‌లలో TRR పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు SC KZJ: TTR (FS+TWS+WCMSC)-21 సెట్స్ TTR(CS+CMSC)--4+4 సెట్స్ ; TTR(FS+DS)-8 సెట్స్ ; GJ-208 సెట్స్‌కు సంబంధించి TRD మోడిఫికేషన్స్". **అంచనా వ్యయం:** రూ. 21,53,440.03 **పూర్తిచేయు కాలం:** 180 రోజులు. **ముగింపు తేది:** 08-11-2024న 15:00 గం.లకు.

**క్ర.సం.:** 02 **NIT No.:** C/E.29/TRD/SC/32/2024-25 **టెండరు నం:** C/E.29/ TRD/SC/32/2024-25 తేది: 07.10.2024 **పని పేరు:** "SC డివిజన్: 1. DKJ-MUGR: CTR(P)-5.16KMs & MTMI JNPD--0.91KMs : ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 2. (a) KZJ-KI Section: TRR(P)--36.802KMs (b) DKJ-MUGR : TRR(P)---11.295KMs (c) MTMI-JNPD: TRR(P)--0.75KMs: ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 3.(a) KZJ-KI : TFTR--26KMs & (b) MTMI-JNPD : TFTR--10.40KMs: ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 4. (a) WD-SC : CTR(P) --7.46KMs; (b) DKJ-MUGR : CTR(P) ---0.53KMs: ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు **అంచనా వ్యయం:** రూ. 26,02,922.62 **పూర్తిచేయు కాలం:** 180 రోజులు. **ముగింపు తేది:** 08-11-2024న 15:00 గం.లకు.

**క్ర.సం.:** 03 **NIT No.:** C/E.29/TRD/SC/33/2024-25 **టెండరు నం:** C/E.29/ TRD/SC/33/2024-25 తేది: 07.10.2024 **పని పేరు:** "SC డివిజన్: 1. BPQ-KZJ సెక్షన్: TRR(P)--- 14.40KMs ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 2. BPQ-KZJ సెక్షన్: TSR(P)--- 6.646 KMs ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 3. (a) BPQ-KZJ : TBR --- 4.857 KMs; (b) BPQ-KZJ : TBR --- 8.093 KMs; (c) BPQ-KZJ : TFR ---134.62 KMs : ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 4.BPQ-KZJ సెక్షన్‌లలో TRR పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు TTR (FS+TWS+ WCMSC)-8 sets, TTR(CS-CMSC)-31 sets; TTR(FS+DS)-8 sets 5.(a) BPQ KZJ: CTR(S) --- 8.245KMs; (b) BPQ KZJ: TRR(S) --- 11.725KMs & (c) KZJ-KI : TRR(S) --- 0.735KMs: ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు. **అంచనా వ్యయం:** రూ. 32,50,369.11 **పూర్తిచేయు కాలం:** 180 రోజులు. **ముగింపు తేది:** 08-11-2024న 15:00 గం.లకు.

**క్ర.సం.:** 04 **NIT No.:** C/E.29/TRD/SC/34/2024-25 **టెండరు నం:** C/E.29/ TRD/SC/34/2024-25 తేది: 07.10.2024 **పని పేరు:** "SC డివిజన్: దిగువ వాటికి సంబంధించి TRD మార్పులు 1. VKB-PRLI సెక్షన్: TRR(P)--- 40.185KMs ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 2.(a) WD-SC: CTR(S) --- 2.20KMs; (b) WD-SC: TRR(S) --- 1.755KMs & (c) WD-SC: TSR(S) --- 12.05KMs: ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 3.(a) WD-SC & VKB PRLI : TBR--- 49.691KMs; (b) WD-SC & VKB-PRLI:TBR--- 4.586KMs ; (c) WD-SC & VKB-PRLI:TBR --- 59 sets; (d) WD-SC & VKB-PRLI:TFR--- 35.785KMs (e) SC-WD :TFTR--- 6.50KMs; (f) SC-WD : TBTR--- 957 Nos : ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 4. WD-SC : TTR - 1 IN 12 (14 SETS), 1 IN 16 (1 SET) : ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు 5. WD-SC : TTR - 1 IN 12 (14 SETS), 1 IN 16 (1 SET) : ట్రాక్ రెన్యూవల్ పనులకు సంబంధించి TRD ఏర్పాట్లు. **అంచనా వ్యయం:** రూ. 41,48,251.60 **పూర్తిచేయు కాలం:** 180 రోజులు. **ముగింపు తేది:** 08-11-2024న 15:00 గం.లకు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం **http://ireps.gov.in** లో లాగిన్ అవ్వండి
2) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు ఎట్టి మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) కాగోరు టెండరుదారులందరూ టెండరు ఫారం ధర & బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చేయువలసిందిగా కోరబడుచున్నారు.
4) కాగోరు టెండరుదారులందరూ GSTIN గుర్తింపు నంబర్లు పొంది వారి ఆఫర్లతో పాటు దాఖలు చేయవలసిందిగా కోరబడుచున్నారు.
5) టెండరుదారు ఏవైనా సవరణల (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ చేయబడినది) కొరకు టెండరు దాఖలు వ్యవధి ప్రారంభ తేది వరకు గమనించాలి.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ TRD, సికింద్రాబాద్**

**No.NW/148/WIII/Tender Notice/2024-25 Dt.15.10.2024**

PUB/1041

టెండరు వివరాలు ఇప్పటికే **www.ireps.gov.in.** లో అప్‌లోడ్ చేయడం జరిగింది.

**క్ర.సం.:** 01 **టెండర్ నం.:** T-202425-3 059 **అథారిటీ:** కో-ఆర్డ్ **పని యొక్క వివరణ** : Sr.DEN/W/ NED అధికార పరిధిలో నాందేడ్ డివిజన్:- SW-I - ఇప్పటికే ఉన్న బఫర్స్ స్టాప్‌ల స్టాండర్డైజేషన్ (నాన్-స్టాండర్డ్ BS) SW-II- జనరల్ మేనేజర్ యొక్క వార్షిక భద్రతా తనిఖీ ఇతర P.Way ఇంప్రూవ్‌మెంట్ వర్క్స్. **టెండర్ విలువ:** రూ. 44059961.36 **ఎర్నెస్ట్ మనీ:** రూ 370300.00 **పూర్తిచేయు వ్యవధి:** 12 నెలలు **టెండరు ఫారం ధర:** రూ. 0

**క్ర.సం.:** 1 టెండర్ నం.: T-202425-3-059 **ఇదే విధమైన పని (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు కోసం)** ట్రాక్ నిర్వహణ పనితో సహా ఏదైనా రైల్వే ట్రాక్ పని.

పై టెండర్ 07/11/2024న 15:00 గంllలకు ముగుస్తుంది

**A1320 Sr.DEN/Co-ord/నాందేడ్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ **www.ireps.gov.in** లేదా **http://www.scr.indianrailways.gov.in** దర్శించండి

# మక్థల్ లో వైభవంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

## రామాయణ గ్రంథం వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయం: మక్థల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్థల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):

రామాయణ గ్రంథం వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మక్థల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రామాయణ గ్రంథం ద్వారా మానవ జీవన విధానాన్ని తెలియజెప్పిన మహనీయులు వాల్మీకి మహర్షి అని అన్నారు. రామాయణ గ్రంథం ద్వారా మానవ జీవన విధానం, మనుషుల మధ్య అనుబంధాలను తెలియజేయడమే కాకుండా లోక కళ్యాణం దేశం కోసం పాటుపడాలని తెలియజేసిన గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్షి అని అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలను గురువారం నారాయణపేట జిల్లా మక్థల్ పట్టణంలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో వాల్మీకి మహర్షి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ఆవరణలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు జీవనం గడిపిన ఆయన దారి దోపిడీలకు పాల్పడి కుటుంబాన్ని పోషించిన వాల్మీకి నారద మహర్షి హితబోధతో రామనామ జపం ద్వారా ఆయన చుట్టూ పుట్టలు పేరుకుపోవడం వల్ల అప్పటివరకు రత్నాకరుడుగా ఉన్న ఆయన వాల్మీకిగా మారడం జరిగిందన్నారు. వాల్మీకిగా మారిన తర్వాత రామాయణం మహా గ్రంధాన్ని రచించి సీతారాముల జీవిత చరిత్రను తెలియజేయడంతో పాటు మనిషి జీవన విధానాన్ని మనుషుల మధ్య అనుబంధాలను ఆ గ్రంథం ద్వారా అందరికీ తెలియజేశారు అని అన్నారు. అలాంటి వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అనుసరణీయమని అన్నారు ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకుని తమ జీవితంలో చెడు అలవాట్లను వదిలిపెట్టి మంచి పనులను చేస్తూ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ,వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి



బోయ వర్గానికి సంబంధించిన వేడుకలు కావని దేశం జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. వాల్మీకి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆయన వారసులుగా వాల్మీకి బోయలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. వాల్మీకి బోయ సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు రానున్న వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి మహర్షి నూతన మందిరంలోనే జరుపుకుందామని అందుకు అవసరమైన చర్యలను చేపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహర్షి విగ్రహాన్ని తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానని అందుకు వాల్మీకి బోయ సంక్షేమ సంఘం తనకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వాల్మీకి కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కూడా వీలైనంత త్వరగా కేటాయిస్తామని అన్నారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు తనవంతుడు కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృతంలో తొలి గ్రంథంగా రామాయణ మహా గ్రంథాన్ని రచించి ఆదికవిగా పేరు పొందాలని అన్నారు.రామాయణ గ్రంథం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వేల సంవత్సరాల క్రితమే వాల్మీకి మహర్షి నేటి పరిస్థితులను గుర్తించి రామాయణ గ్రంథంలో మానవ జీవన విధానాన్ని మానవ విలువలను నైతికతను తెలియజేశారని అన్నారు. ఈ సృష్టి ఉన్నంత వరకు వాల్మీకి రామాయణం మానవ జీవన విధానమే కాకుండా నేటి సామాజిక అంశాలను రాజకీయ అంశాలను రామాయణంలో తెలియజేయడం జరిగిందన్నారు. మహర్షి వాల్మీకి కేవలం ఒక బోయ జాతికి సంబంధించిన వేడుక కాదని ఇది యావత్



ప్రపంచం జరుపుకోవాలసిని గొప్ప పండుగ అని అన్నారు. వాల్మీకి మహర్షి సూచించిన మానవ జీవన విధానాన్ని అనుసరించి ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని వాల్మీకి మహర్షి రామాయణం ప్రతి ఒక్కరూ అనుసరించాలని కొండయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు మాజీ జెడ్పిటిసి జి లక్ష్మారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ కాంగ్రెస్ నాయకులు జి .గోపాల్ రెడ్డి ,కట్ట సురేష్ కుమార్,కావాలి తాయప్ప, ఆనంద్ గౌడ్ ,బిజెపి నాయకులు దేవరింటి నర్సింహారెడ్డి, కర్ని స్వామి, జి.బలరాం రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, చిన్న హన్మంతు,వాల్మీకి బోయ సంక్షేమ సంఘం నాయకులు బోయ రవికుమార్,బి .ఆంజనేయులు సూర్య ,బి.శ్రీనివాసులు, చిన్న వెంకటేష్,బోయ వెంకటేష్, చిన్న కొండయ్య,బోయ నర్సింహా,బి.కుర్మయ్య ,కత్తెపల్లి రాములు,బి.రామకృష్ణ,చిన్న నర్సిములు ,పెద్దబోయ హన్మంతు, సాయిబాబా,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా

గద్వాల్( ప్రజాజ్యోతి) అక్టోబర్ 17:
జోగులాంబ గద్వాల్ మండలం బీరెల్లి



గ్రామంలోగురువారం రోజు ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిపిన,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు,మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణారెడ్డి బహుజనసేన జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య అనంతరం వారు మాట్లాడుతూ, ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించారు మనం ఏదో సందర్భంలో రామాయణం గురించి ఆ సీతారాముల గురించి ప్రపంచానికి తెలియజేశారు.గ్రామాలలో వాల్మీకి విగ్రహం చేయడం గ్రామంలో ఒక పండగ వాతావరణం నెలకొంటుంది ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని అనుగ్రహం ఉన్న ఉన్నప్పుడే మనం ఏపని చేసినా ఆపనిలో విజయం కలుగుతుంది తెలిపారు. భారతదేశం కొరకు ప్రాణ త్యాగాలు చేసి స్వతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మరణించిన వారికి ఏ విధంగా ప్రభుత్వం తరపున వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వం కార్యాలయాలు నిర్వహిస్తారు.వాల్మీకి జయంతి వేడుకలు ప్రభుత్వం తరపున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గద్వాల నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది వాల్మీకి జయంతి వేడుకలు పండగ వాతావరణం వాల్మీకి మహర్షికి పూజించుకొని జరుగుతుంది.గ్రామాలలో రైతులు,ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వాల్మీకి మహర్షి ఆశీస్సులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.ఈ కార్యక్రమంలోయువ నాయకులు పోస్ట్ బీచుపల్లి,నిలేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ జయన్న, వాల్మీకి సంఘం అధ్యక్షులు.వెంకటన్న, వాసు నాయుడు, బోయ గోపాల్,పరుశురాం నాయుడు,అంగడి కిష్టన్న, గడ్డం శ్రీరాములు,హెూటల్ నరసింహ,సీఎం వెంకటేష్,పౌలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సిట్ అయితే వచ్చింది కానీ వెళ్ళడానికి పేదరికం అడ్డొస్తుంది

## ఎవరైనా దాతలు హెల్ప్ చేయవలెను అని కోరుతున్న విద్యార్థి తల్లిదండ్రులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 17:

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో. టాలెంట్ కు పేదరికం అడ్డుకాదని నిరూపించి పట్టుదలతో ఎంబిబిఎస్ సిటు సాధించి ప్రతిభ కనబరిచిన బి,పరమేష్ వరప్రసాద్ ఉండవెల్లి మండలం కేంద్రానికి చెందిన బి శ్రీరాములు రామదేవి దంపతులకు చెందిన రెండోవ కుమారుడు బి,పరమేష్ వరప్రసాద్ ఎంతో కష్టపడి,ఎన్ని ఎవరోదాలు ఎదురైనా నీట్ లో మంచి ర్యాంక్ సాధించి పట్టుదలతో ఎంబిబిఎస్ సిట్ సాధించి తనకున్న టాలెంట్ కి పేదరికం అనేదే అడ్డుకాదని నిరూపించారు.పరమేష్ వారి కుటుంబం చాలా పేదరికంగల కుటుంబం వారి రోజువారీ కుటుంబం ఖర్చులకి కూడా చాలా ఇబ్బంది పడేవారు. అయినా వారి తల్లిదండ్రులు ఒక పూట తిని తినక పస్తులు ఉండి పరమేష్ నీ మెడిసిన్ లో డాక్టర్ సిట్ సంపాదించే వరకు చాలా కష్టపడ్డారు. ఈరోజుల్లో ఉండే చాలామంది పిల్లలు స్మార్ట్ ఫోన్ కే బానిసలు అవుతారు,కానీ పరమేష్ వర ప్రసాద్ తన కుటుంబ ఆర్థిక స్థితి గతులని చిన్నపటి చూసి ఎంతో కష్ట పడి,తన కుటుంబ ఆర్థిక పరిస్థితు వల్ల సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ హాస్టలోనే ఉంటూ తన పట్టుదలతో మెడిసిన్ లో డాక్టర్ సిట్ సంపాదించి ప్రతిభ కనబరిచారు. పరమేష్ వరప్రసాద్ తనకున్నా టాలెంట్ తో మెడిసిన్ లో డాక్టర్ సిట్ అయితే సాధించారే కానీ, ఆ డాక్టర్ కోర్స్ పూర్తి చేయడానికి సంవత్సరానికి 3 లక్షలు అవుతాయి కానీ పరమేష్ వారి తల్లి దండ్రుల దగ్గర రోజువారీ ఖర్చులకే ఇబ్బంది పడుతుంటే అవి ఎలాగా తీసుకురావాలని వారి తల్లి దండ్రులు అయ్యోమాయ్యోమంలో ఉన్నారు,మన పేదింటి బిడ్డ పరమేష్ డాక్టర్ సిట్ సాధించడం అనేది కళగా పెట్టుకొని ఏంబిబిఎస్ సిట్ సాధిస్తే,కానీ వారికున్న ఆర్థిక పరిస్థితులు వల్ల చదవలేక పోతాడేమో అనిపిస్తుంది.కావున మన పేదింటి బిడ్డ పరమేష్ కు మనకు తోచినంత ఆర్థిక సహాయం చేస్తూ పేదింటి బిడ్డకలను నెరవేర్చగల్లమని కోరుతూ ఆర్థిక సహాయం చేయగలరని మనవి.

సహాయం చేయదలిచినా వారువారి కాంటాక్ట్ నెంబర్స్
9014442008
6302906336
9398810395.



# రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

## సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ డి. టి నాగరాజు

అడ్డాకుల, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)
దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే బియ్యం అమ్మిన వారిపై, కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాహసిల్దార్ నాగరాజు హెచ్చరించారు. గ్రామాలలో పది రూపాయలకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి మధ్య దళారులకు అమ్మడంతో వారు రైస్ మిల్లులకు 30 రూపాయలకు అక్రమంగా మిని డీ.సీ.ఎంలలో బియ్యాన్ని తరలిస్తున్నారని ఇటీవల “ ప్రజా జ్యోతి “ దినపత్రికలో వార్త ప్రచురితమైనది. దీనికి స్పందించిన ఆయన గురువారం “ ప్రజా జ్యోతి” తో మాట్లాడుతూ గత వారం రోజుల నుండి దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల, కొత్తకోట, మదనాపురం, కౌకుంట్ల, దేవరకద్ర, మండలాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం పూట గ్రామాలలో పది రూపాయలకు బియ్యం కొనుగోలు చేసే వారిపై నిఘా ఏర్పాటు చేశామని, అలాగే రేషన్ డీలర్లను సైతం అప్రమత్తం చేశామని చెప్పారు. ఉదయం, రాత్రి సమయాలలో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు జాతీయ రహదారిపై కందూరు, వెల్టూరు గ్రామాల సరిహద్దులలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రేషన్ బియ్యం అక్రమంగా సేకరించి మినీ డీసీఎంలలో తరలించి వాటిని రైస్ మిల్లులకు అమ్ముతున్నారనే సమాచారం అందిందని, రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న మినీ డీసీఎం లను సీజ్ చేయడంతో పాటు, బియ్యాన్ని కొనుగోలు చేసిన రైస్ మిల్లులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైనా రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నట్లు గాని, సేకరించిన బియ్యాన్ని ఒక దగ్గర డంపు చేసినట్లుగాని, డంపు చేసిన బియ్యాన్ని మినీ డీసీఎంలలో తరలిస్తున్నట్లుగాని సమాచారం అందితే ప్రజలు 79815 70678 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

(ప్రజా జ్యోతి) వంగూరు అక్టోబర్ 17
బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని ఎకరాకు సంవత్సరానికి 15 వేల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు భరోసా నిధులు వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అలాగే రైతులందరికీ కూడా షరతులు లేని రుణమాఫీ చేయాలని పేర్కొన్నారు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ప్రతి బూతులో వెళ్లి అందరినీ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం చేసుకునే



ఈరోజు జరిగినస్థానిక ఒంగోలు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం గా వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి అలాగే రైతు రుణమాఫీ కూడా అందరికీ సకల%శీ%ల్లోమాఫీ అయ్యేవిధంగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పుతుందని రైతు విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అన్ని వివరించి సభ్యత్వ నమోదులో పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి జిల్లా నాయకులు అలే భీమయ్య మండల నాయకులు సిల్వేరు సైదులు నవీన్ రెడ్డి యాదయ్య కొమ్ము మల్లేష్, సైదులు, కృష్ణ, రాఘవేందర్, భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# తీరిన ఎండ్ల నాటి ప్రజల కల

అడ్డాకుల, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామం నుండి వడ్డేపల్లి గ్రామం వరకు, కందూర్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి చౌడాయిపల్లి గ్రామం వరకు బి.టీ రోడ్లు మంజూరు కావడం చాలా సంతోషించదగ్గ విషయమని, వడ్డేపల్లి, చౌడాయిపల్లి ప్రజల



చిరకాల వాంఛ నెరవేరిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారెడ్డి దేవేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు బీ.టీ రోడ్లు మంజూరు కావడంతో గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే ఇంట్లో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి రోడ్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా “ ప్రజా జ్యోతి “ తో దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని, ఇటీవల జరిగిన ఎం.పీ ఎన్నికలలో వడ్డేపల్లి, చౌడాయిపల్లి ప్రజలు తమ గ్రామాలకు బి.టి రోడ్డు కావాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు గ్రామాల ప్రజల కోరికను నెరవేర్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిలీప్ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

గద్వాల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):
దివ్య జ్ఞానంతో రామాయణ మహాకావ్యాన్ని గొప్పగా రచించి ప్రపంచానికి అందించిన వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు.గురువారం రోజున ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి వేటగాని వృత్తి తో జీవితం గడిపి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకి గా మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ గారని,వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని,ఏ వయసులో అయిన పట్టు దళ తో పని చెస్తే విజయం సాధించవచ్చు అని నిరూపించారని కొనియాడారు. ఈ కార్యాలయంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి సతీశ్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు,ఆర్ ఐ లు వెంకటేష్,హరీఫ్, సూపరింటెండెంట్ లు, అయ విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుడ్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి–అక్టోబర్ 17:

తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు శంకర్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని జీవన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గురువారం పరామర్శించి వెంకట్ రెడ్డి కి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లను కోరారు.

# బిసి కులగణన పక్షపాతం లేకుండా నిర్వహించారు

## -జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ డిమాండ్

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 17:
బీసీ కుల గణనా పక్షపాతం లేకుండా నిర్వహించాలని ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రాష్ట్రంలో విలిపివేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఎస్సీ, ఎస్టీ కులగనునతో పాటు రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సమగ్ర సర్వే నిర్వహిస్తేనే విద్యా,ఉద్యోగ, ఉపాధి,ఆర్థిక,రాజకీయ,సామాజిక స్థితిగతులపై శాస్త్రీయంగా పూర్తి సంపూర్ణ సమాచారం లభ్యమవుతుందన్నారు బీసీ గణనలో పక్షపాతం చూపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈనెల 24 నుండి ప్రారంభమయ్యే సమగ్ర కుల గణన ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా తిరిగి కొందరితో చర్చించడం ద్వారా సమగ్ర నివేదిక తయారు చేయలేరని ఇంటింటి సర్వే ప్రారంభించాలని అన్నారు.ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల సవరణ జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య కార్యక్రమాలు నివాహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ధన్నోజు అరవింద్ చారి, గొడుగు రాజు, శంకర్, మౌలాన,నవీన్,మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## తెలంగాణ బిసి ప్రజా సంఘం సంగెం మండల అధ్యక్షులుగా వేల్పుల అనిల్ యాదవ్



**సంగెం,అక్టోబర్17(ప్రజాజ్యోతి):** తెలంగాణ బిసి ప్రజా సంఘం సంగెం మండల అధ్యక్షులుగా వేల్పుల అనిల్ యాదవ్ ను నియమి స్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షులు నాయిని భరత్ గురువారం రోజున నియామక పత్రం అందజేశారు.వరంగల్ లో తెలంగాణ బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లా తెలంగాణ ప్రజా సంఘం అధ్యక్షులు దయ్యాలా ప్ర భాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షులు నాయిని భరత్ హాజరయ్యారు.సంగెం మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వేల్పుల అనిల్ యాదవ్ ను సంగెం మండల తెలంగాణ బిసి ప్రజా సంఘం అధ్యక్షులుగా నియమిం చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా వేల్పుల అనిల్ యాదవ్ మాట్లాడుతూ...నా పై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాన న్నారు.ఈ కార్యక్రమంలో బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నా యిని భరత్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య,రాష్ట్ర సెక్రట రీ వాసం సురేష్,రాష్ట్ర మహిళా కార్యదర్శి చిత్తారీ రజిత,వరంగల్ భూ పాలపల్లి జిల్లాల అధ్యక్షులు దయ్యాలా ప్రభాకర్,చిత్తారీ సంజీవ,జిల్లా మహిళా కార్యదర్శి మేడిపల్లి శ్రీలత,సిటీ అధ్యక్షులు గోగ్గాలా సాంబ య్య,బిసి నాయకులు మాడిశెట్టి చంధు,తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు



**పర్వతగిరి,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** ఇటీవల నియామక పత్రాలు పొందిన ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్లుగా పర్వతగిరి మండలం విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. పర్వతగిరి మండలానికి 15 మంది నూతన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంపిక చేయబడ్డారని అందులో 14 మంది గురువారం రోజు విధుల్లో చేరినట్లుగా తెలిపారు. సంబంధిత పత్రాలను సమర్పించుటకు మండల విద్యా వనరుల కేంద్రానికి విచ్చేసిన ఉపాధ్యాయులను ఉద్దేశించి యంఈఓ లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఉజ్వలమైన భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని, అందరూ అంకిత భావం తో పనిచేస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్సి సిబ్బంది శిల్ప, జయరాజ్, సీఆర్పిలు ప్రవీణ్, రజిత, శ్రీనివాస్ సుధ, సంధ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలం యోధుడు షోయబ్ఉల్లాఖాన్ స్ఫూర్తితో ఉద్యమించాలి



**మరిపెడఅక్టోబర్17(ప్రజా జ్యోతి)** కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ స్ఫూర్తి తో ఉద్యమించాలని టీయూ డబ్ల్యూ జెఐ జేయు మండల అధ్యక్షుడు సత్తార్ పాషా,ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు రియాజ్ లు పిలుపునిచ్చారు.తెలంగాణ మట్టిబిడ్డ, ప్రజల కోసం పనిచేసిన దేశభక్త జర్నలిస్టు షోయబుల్లాఖాన్ 104 వ జయంతి సందర్భంగా మరిపెడ పట్టణంలో ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ టీయూడబ్ల్యూజే,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళిఅర్పించింది. ప్రాణాన్నిసైతంలెక్కచేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబ్ ఉల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని వారు అన్నారు.నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబ్ ఉల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణ బద్ధుడై పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీరంగం శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా,మండల కార్యాదర్శి మచ్చ రాజేష్,సహాయ కార్యదర్శి పోతులగోవర్ధన్, బోడనాగేందర్, బోడ శ్రీను, వెంకన్న, సతీష్, సురేష్ లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రతినిధుల సమావేశానికి హాజరైన నాయకులు

**రాయపర్తి మండలం అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురు వారంహైదరాబాద్ తెలంగాణ భవన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బి.అర్.ఏస్.వి రాష్ట్ర ప్రతినిధుల సమావేశం లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం బి.అర్.ఏస్.వి, యూత్ నాయకులు.



# హలో.... ఒకే రైట్ రైట్.... తొందరగా వెళ్ళండ్రోయ్

- విక్రమార్కులే అక్రమార్కులకు సమాచారం అందిస్తారు
- ఆకెరు వాగు పరీవాహక ప్రాంతాల నుంచి హిటాచ్, జేసీబీలతో ఇసుక తవ్వకాలు
- లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న దళారులు
- నిబంధనలకు పాతర... ఆగని అక్రమ ఇసుక రవాణా

పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులు



**పర్వతగిరి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం అకేరు వాగు పరివాహక ప్రాంతాలు సీఎం తాండ, రోల్లకల్, కలెడ గ్రామాల నుండి ఇసుక అక్రమార్కులు ఇష్టారాజ్యంగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. ఈ బాధ్యత ఎవరిది? గతంలో ఇసుక అక్రమ రవాణా నిరోధానికి రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులు బృందాలుగా ఏర్పడి తవ్వకాలు చేయకుండా చూసేవారు. ప్రస్తుతం మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల అ ధికారుల ఇసుక రవాణాను అడ్డుకోవడం తమ బాధ్యత కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మైనింగ్ అధికారులు వాల్టా, థర్డ్ ఆర్డర్ స్ట్రీమ్ ప్రకారం రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఇసుక రవాణాను అడ్డుకోవాల్సింది మైనింగ్ శాఖ అధికారులనేనని, ఇందుకు సంబంధించిన జీవోలు సైతం ఉన్నాయని, తాము ఇతర పనుల్లో బీజీగా ఉంటామని రెవెన్యూ శాఖ అధికారులు అంటున్నారు. అన్ని రకాలుగా రక్షణ చూసుకోవాల్సిన రక్షకబటులు అటుగా వెళ్లరు. ఒకవేళ వెళ్లినా చూసి చూడనట్టుగా వెళ్లిపోతారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోరు అసలు పట్టించుకోరు అని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ 100 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇస్తే, గోప్యంగా ఉంచవలసిన వివరాలను అక్రమార్కులకు ముందే తెలిపి, అక్రమార్కులందరూ అక్కడి నుండి వెళ్లిపోయిన తర్వాత విక్రమార్కులు అక్కడికి చేరుకొని ఎవరు ఇక్కడ లేరు కదా 100కు డయల్ చేసింది ఎవరు అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారు అని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవలసిందిగా పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### విక్రమార్కులే అక్రమార్కులకు సమాచారం....

ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు వందలాది ట్రాక్టర్లు ఇసుక నింపుకొని వారి ఇళ్ల దగ్గర ఉంటారు. సాయంత్రం 7 గంటల నుండి ఇసుక అమ్మడానికి వివిధ గ్రామాలకు వెళ్లడానికి డ్యూటీలో విక్రమార్కులకు ఫోన్ చేసి ఎవరైనా ఉన్నారా సార్ బయల్దేరమంటారా సార్ అని సమాచారం తెలుసుకుంటున్నారు. కొంత సమయం తర్వాత విక్రమార్కులు ఇసుక దళారులకు ఫోన్ చేసి ఇక అందరూ ఇక్కడే ఉన్నారు మీరు అటువైపుగా వెళ్ళండి రా అని సమాచారం ఇస్తున్నారని ఇక మేము ఎవరికీ చెబితే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తారు అని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు.

## గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎంపిక చేయాలి



- బిఆర్ఎస్ మండల పార్టీ నాయకుల డిమాండ్

**పర్వతగిరి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ సభల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎంపీడీవో శంకర్, ఎమ్మార్వో వెంకటస్వామి కి వినతి పత్రం అందజేశారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించి అనేక అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడ్డారని,ఇప్పుడు కూడా కాంగ్రెస్ నాయకులను కమిటీలో చేర్చి పాత పరిస్థితే తీసుకురావొద్దని అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో అనేక అక్రమాలు చోటు చేసుకోగా, కొత్తగా మరోసారి కుచ్చుటోపీ పెట్టి దోపిడీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ జోక్యం ద్వారా అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని,గ్రామ సభలు ఏర్పాటుచేసి నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని లేదంటే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు. మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీల్లో కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని మాత్రమే ప్రతిపాదిస్తున్నారని, నిబంధనలను పట్టించుకోవడం లేదని ప్రస్తుతం వేసిన కమిటీలను రద్దుచేసి కొత్త కమిటీలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మెరుగు వెంకన్న,మాజీ యంపిపి కమలా పంతులు, సినియర్ నాయకులు మాజి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, మాజీ యంపిటిసిలు మాడుగుల రాజు,మోహన్ రావు,మల్లయ్య, మాజీ సర్పంచ్ లు ఆమడగాని రాజు, చిన్నపాక శ్రీనివాస్,రంగు కుమార్, సముద్రాల రాజయ్య,మండల మహిళా నాయకురాళ్ళు బరిగల విజయ, శనిగరం శశిరేఖ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల భాస్కర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల కోసం గెరిల్లా యుద్ధం సాగించిన ధృవతార కొమురం భీమ్

- అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు



**పర్వతగిరి,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ అని నినదించి గిరిజనుల విముక్తి కోసం నాటి నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం సాగించిన ఉద్యమ దృవ తారా కొమురం భీమ్ అని అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు అన్నారు. గురువారం కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ వద్దగల దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం ప్రక్కన ఉన్న మ్యూజియంలో ఆదివాసి కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అంతకుముందు కొమురం భీమ్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగిలి బాబు మాట్లాడుతూ కొమురం భీమ్ చేసిన పోరాటం వలన ఆదివాసీలకు గాని, అణగారిన వర్గాల వారికి గాని నేడు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అంటే అది కొమురం భీమ్ చేసిన త్యాగమని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అనగారిన వర్గాల వారు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్సీగా నర్సిరెడ్డినే గెలిపించుకుందాం

- టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి



**మరిపెడ,అక్టోబర్17(ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధి లో నల్గొండ, ఖమ్మం , వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఎంతో ఉందని టీ ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. గురువారం మరిపెడ మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు మరియు ప్రచార కార్యక్రమాలలో భాగంగా గురుకులాలు, కళాశాలలు,పలు ఉన్నత పాఠశాలలో ప్రచారకార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలసీతారాంపురం లో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలోఆయనమాట్లాడుతూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చట్ట సభల్లోఉపాధ్యాయప్రతినిధిగా ఉంటూఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు కావడంలోముఖ్యపాత్ర వహించారని,అదేవిధంగాకేజిబివిపాఠశాలలు ,ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల పట్ల స్పందించి ప్రశ్నించే గొంతుక గా ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేశారనిఅన్నారు.ప్రభుత్వాలు ఏవైనా ఉపాధ్యాయులకు నోట్లో నాలుకగా ఉంటూ ఏ సమస్య వచ్చినా వారికి అండగా నర్సిరెడ్డి నిలిచారని,తన నియోజకవర్గ అభివృద్ధ నిధులను మొత్తం పాఠశాల అభివృద్ధికే కేటాయించారని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని కూడా సంఘానికి కేటాయించి కేవలం తన ఉపాధ్యాయ పెన్షన్ తో మాత్రమే జీవితాన్ని కొనసాగిస్తు నేటి సమాజానికి. ఆదర్శంగా నిలిచారన్నారు.రానున్న ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్సీగాఅలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ స్థానంకు గాను ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు షెడ్యూల్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు. నవంబర్ 6 వరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని అదే నెల 23న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితా పై అభ్యంతరాలను డిసెంబర్ తొమ్మిది వరకుకొనసాగుతుందన్నారు పూర్తి జాబితా డిసెంబర్ 30న విడుదల చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివర లో గాని ఫిబ్రవరి మొదటి వారంలో గాని జరిగే అవకాశం ఉందని వారన్నారు.అందువల్ల యుటిఎఫ్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఓటు నమోదుచేయించుకోవాలని వారు పిలుపునిచ్చారు .రానున్న రోజుల్లో జరగబోయేపోరాటాలకు మన ఎమ్మెల్సీ స్థానం కీలకం కాబోతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ,ప్రధాన కార్యదర్శి యాఖుబ్ , కార్యదర్శి నందిగామ జనార్ధన చారి,మండల అధ్యక్ష,ప్రధాన గోవర్ధన్,ప్రభాకర్ లు, సభ్యులుశ్రీనివాసరావుయాకయ్య,నాగరాజు, మంగు, దేవ్లా, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం



- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ సిటీ, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** ఆది కవి, మహా కవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. గురువారంజిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని చరిత్రే చెప్తోందని, ఈ రోజు మనం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని అన్నారు. రెండు పక్షులలో ఒకటి మరణించిన సందర్భంలో శోకం నుండి మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహర్షి వాల్మీకి అని కొనియాడారు.అందరికీ అనుసరణీయం అయిన రామాయణం రచించిన ఆది కవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడని తెలిపారు. జ్ఞానం ఎవరో ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని కలెక్టర్ అన్నారు.వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ అధికారి పుష్పలత, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జయంతి, ఇతర జిల్లా అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు సాంబశివరావు, ఐలయ్య, కలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**మరిపెడ,అక్టోబర్17 (ప్రజా జ్యోతి)** గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు చేసి బెల్లం పానకం ను ధ్వంసం చేశారు. మరిపెడమండలంలోని గాలివారి గూడెం గ్రామ శివారు లోని టిలావత్ తండా లోజిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆదేశాల మేరకు మరిపెడ,ఎస్సైలు సతీష్,సంతోష్ లఆధ్వర్యంలో తండాలలో గురువారం దాడులు చేశారు.300 లీటర్లు బెల్లం పానకం ధ్వంసం చేసి,4గురు వ్యక్తులు నుండి 20 లీటర్లు గుడుంబా సీజ్ చేసి 4గురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ గుడుంబా తయారీదారులను బైండోవర్ చేయడంజరుగుతుందన్నారు.ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ దాడులు రేషన్ బియ్యం పట్టివేత



**ఆత్మకూరు, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో తక్కళ్లపల్లి చిరంజీవి అక్రమంగా పీడీఎస్ బియ్యం డంప్ చేస్తున్నారనే విశ్వశనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులుగురువారం దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి చిరంజీవి 11 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అదే గ్రామానికి చెందిన కంది సమ్మిరెడ్డి ఇంట్లో నిలువ చేశాడనే పక్క సమాచారంతో ఈ దాడులు జరిపినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు నిందుతుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, ఆర్ ఎస్సై శరత్, టాస్క్ ఫోర్స్ టీమ్ పాల్గొన్నారు.

## భగీరథ పైప్ లైన్ లీక్ .. వృధాగా పోతున్న నీళ్లు

* పట్టించుకోని అధికారులు



**దామెర, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** భగీరథ పైప్ లైన్ లీకై నీళ్లు వృధాగా పోతున్నాయి. దామెర మండలం సింగరాజుపల్లి శివారులోని భగీరథ ప్యూరిఫికేషన్ సెంటర్ నుండి కొద్దీ దూరంలోనే మెయిన్ పైప్ లీకై నీళ్లు వృధాగా ఎస్సారెస్పీ కెనాల్ పోతున్నాయి. భగీరథ ప్లాంట్ కొద్దీ దూరంలోనే లీకై పోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదు. నీళ్లు పైకి కనపడకుండా ఇసుక బస్తాలు అడ్డుగా పెట్టి కవర్ చేస్తున్నారు. పైప్ లైన్ లీక్ కాకుండా నీళ్లు వృధాగా పోకుండా శాశ్వత పరిష్కారం చూడటం లేదు. అధికారులు నిత్యం వెళ్లే మార్గం లోనే నీళ్లు వృధాగా పోతున్నప్పటికీ నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని చుట్టూ పక్కల రైతులు ఆరోపిస్తున్నారు. లక్షలు ఖర్చు చేసి ప్లాంట్ ఏర్పాటు చేసి ప్యూరి ఫై చేసిన నీరు కెనాల్ లో వృధాగా పోకుండా జాగ్రత్త తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని అలసత్వం వహిస్తున్న భగీరథ అధికారులపై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల రైతులు కోరుకుంటున్నారు.

## రామాయణాన్ని రచించి ప్రపంచానికి చాటిన మహాకవి వాల్మీకి

### తహసిల్దార్ లాల్ బహదూర్

రామన్నపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.

రామాయణాన్ని రచించి ప్రపంచానికి చాటిన ఆది కవి వాల్మీకి మహర్షి అని రామన్నపేట తాసిల్దార్ లాల్ బహదూర్ అన్నారు.వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ లాల్ బహదూర్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొండ శోభ, సిబ్బంది స్రవంతి, శైలజ, పద్మ, ఉమామహేశ్వర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంట్ కాలుష్య ఫ్యాక్టరీతో ప్రజల ప్రాణాలకు ముప్పు తేవద్దు.

### తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్.

రామన్నపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.



ఆదాని అంబుజా సిమెంట్ కాలుష్య ఫ్యాక్టరీకి రామన్నపేట మండల ప్రజానీకం సుముఖంగా లేరని ఎట్టి పరిస్థితుల్లో ప్రజాభీష్టాన్ని కాదని ప్రభుత్వం ముందడుగు వేయొద్దని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ రామన్నపేటలో డ్రైపోర్టు, లాజీస్టిక్ పార్కు ఏర్పాటు పేరుతో రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి వారిని మోసగించి 360 ఎకరాలు సేకరించి గుట్టుచప్పుడు కాకుండా ఇప్పుడు సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామనడం సమంజసం కాదని ఆయన అన్నారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు చుట్టుపక్కల గ్రామాల చెరువుల నీటిని తీసుకుంటామని సంస్థ తెలపడం విడ్డురంగా ఉందని ఓవైపు ధర్మారెడ్డి పల్లెకాలువ పూర్తిస్థాయిలో కంపెని సరిహద్దుల్లోకి వెళ్లిందని రామన్నపేట దిగువ మండలాలైన చిట్యాల, నార్కట్పల్లి చెరువులకు ధర్మారెడ్డి పల్లెకాలువ నీరు ప్రశ్నార్ధకంగా మారునున్నదని సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుచేస్తే పాడిపంటలకు తీవ్రనష్టం జరిగి రైతులు నష్టపోతారని పశుగ్రాసం కూడా దొరికే జాడ ఉండదని మండలంలో వేలసంఖ్యలో వృత్తిదారులైన చేనేత పరిశ్రమకు తీవ్ర నష్టం జరుగనున్నదని ప్రజారోగ్యం పూర్తిస్థాయిలో దెబ్బతిని ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగే ఏ పరిశ్రమను సైతం అంగీకరించబోమని అయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరే రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి బోగస్ కంపెని పేరుతో భూములు సేకరించిన విషయంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి సిమెంట్ పరిశ్రమకు అనుమతులు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ తో ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదం

రామన్నపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.

రామన్నపేట మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీతో ప్రజల ఆరోగ్యాలకుహప్రమాదం ఏర్పడనుందనిహముస్లిం మైనార్టీహవెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబుజాహసిమెంట్ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా మైనార్టీ నాయకులుహమాట్లాడుతూ..... మన తరాలు భవిష్యత్తు తరాలు బాగుండాలంటే ఆదానిహగ్రూప్ నిర్మించతల పెట్టిన అంబుజ సిమెంట్హకాలుష్య పరిశ్రమను ముక్తకంఠంతోహవ్యతిరేకించాలని కోరారు .హఈనెల 23 న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు ఇంటిల్లిపాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.హకాలుష్య సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల కరోనా కన్నా ప్రాణాంతకమైన సిల్ కోసిస్ వ్యాధితో పాటు చర్మ రోగాలు, క్యాన్సర్ ఫ్లోరోసిస్, శ్వాసకోశ, ఇతర వ్యాధులతో పాటు ఆక్సిజన్ తీసుకోలేని పరిస్థితి ఏర్పడు తుందన్నారు. పచ్చని పంట పొలాలుహబీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. శబ్ద కాలుష్యంతో నిద్రలేని రాత్రులు గడపవలసి వస్తుందని హెచ్చరించారు.సిమెంట్ పరిశ్రమ వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కు ఎలాంటి లాభంహలేదని 100 రెట్ల నష్టమే ఎక్కువగా ఉందని వారు తెలిపారు. మన రామన్నపేట పరిసర గ్రామాలు సుభిక్షంగా ఉండాలంటే, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రజాభిప్రాయ సేకరణలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకించి తీరాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎండి రేహాన్, ఎండి జమీరుద్దీన్ మిర్జా ఫజల్ బేగ్, ఎండి అక్రమ్,మీర్జా బషీర్ బేగ్, ఎండి నాసర్, ఎం ఏ వాహెద్, మన్సూర్ అలీ, ఎస్.కె చాంద్ ,జానీ, మహబూబ్ అలీ ,షబ్బీర్,హఎండి అన్వర్, ఎండి ఫెరోజ్,హఅస్లం బేగ్, ఎండి రహీం,హఎండిహతాహెర్, మిర్జా ఇనాయత్ బేక్, మజీద్ బేగ్, అంజద్, అరిఫ్, అబ్దుల్ మాలిక్, నౌషేర్, అజీమ్, కరీం, అజార్, మానాన్ ,సోహెల్, రిజ్వాన్, బసిత్ ,అబ్దుల్ రెహమాన్, జానీ ,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న డిగ్రీ, పిజీ కళాశాల ల నిరవధిక సమ్మె

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పిజి కళాశాల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కాలేజీలో సమ్మె కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా చెల్లించాల్సిన ఫీజుబకాయలు చెల్లించకపో వడం వలన కళాశాల నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నామని అన్నారు. తమ ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఫీజు బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగోజు రవి, దామెర శ్రీనాథ్, ఇంద్రసేనారెడ్డి, కుక్కల నాగార్జున రెడ్డి,సరికొండ సత్యం,జానకి రాములు,ద్రైద సత్యం, వినయ్,గౌతమి తదితరులు ఉన్నారు.




## యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్

### సెల్ ఫోన్ ఆరోగ్యానికి చేటు.. ఆటలే ఆరోగ్యానికి తొలిమెట్టు

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)

భువనగిరి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీ ని ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు





ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి భువనగిరి కోట వరకు నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయం వద్ద కాగడ వెలిగించి జెండా ఊపి ఈ ర్యాలీ ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే ఒక ఉద్దేశంతో మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి , సీఎం కప్పు 2024 టార్చ్ రిలే ర్యాలీని అక్టోబర్ 3 నాడు ఎల్బీ స్టేడియంలో ప్రారంభించారు. గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతంలో దాగి ఉన్న మట్టిలో మాణిక్యాలన్నీ వెలికి తీసి యువతలో దాగివున్న క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా,మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు..క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు.సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి గ్రామస్తులు ఘన సన్మానం

తుంగతుర్తి అక్టోబర్17(ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండలం గుడి తండ పరిధిలోని రాజా తండ గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి బదిలి పై తాళ్ల సింగారం గ్రామానికి వెళ్తున్న గోసుల వెంకన్న ను గ్రామస్తులు అంగన్వాడి టీచర్లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జైపాల్ నాయక్ మాట్లాడుతూ..గ్రామంలో గత 2 సంవత్సరాలు వెంకన్న సార్ ఉపాధ్యాయ వృత్తి చేస్తూ పిల్లలకు విద్యాబోధనతో పాటు గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, గ్రామంలో ఐకమత్యంగా ఉండి గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో బోధించే వాడని అన్నారు. అతికొద్ది సమయంలోనే మాలో ఒకరిగా ఉంటూ ప్రతి కార్యక్రమలో అందరితో పాలుపంచుకుంటు నా ఊరు అని భావించి పిల్లలతో పెద్దలతో మమేకమై గౌరవంగా కలిసి మెలిసి ఉన్న గొప్ప ఉపాధ్యాయులు అన్నారు. పిల్లలకు చదువు నేర్పిస్తూ ఊరు పెద్దలకు మంచి కొరకు సూచనలు, సలహాలు చెప్పడం జరిగేదని గుర్తు చేసుకున్నారు.

ఆదర్శ భావాలు,సామాజిక స్పృహ ఉన్న వెంకన్న సారు లాంటి ఉపాధ్యాయు లు మారుమూల గిరిజన గ్రామాలకు ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుల బోధనలో, విద్యార్థులు, గ్రామస్తులు సన్మార్గంలో ప్రయాణిస్తారన్నారు. అనంతరం గ్రామస్తులు,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత,ఆరోగ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు లాలు నాయక్, రవి, పార్వతి, బిచ్చా తదితరులు పాల్గొన్నారు.



## టాటా కంపెనీ వారి రైతు అవగాహన సదస్సు..

### టాటా వారి బిగేక్స్ వాడిన రైతుల ఇంటా అధిక దిగుబడులు..

నాంపల్లి,అక్టోబర్ 17(ప్రజా జ్యోతి )

రైతు అవగాహన సదస్సుని టాటా కంపెనీ రైతు పత్తి ప్రదర్శనక్షేత్రంలో నిర్వహించారు.మెట్ట మరియు నీటి వసతులు ఉన్న ప్రాంతాల్లో రైతుల అత్యధికంగా



పండించే పంట పత్తి. పత్తి పంట వేసిన దగ్గర నుండి రైతు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాడు అయితే టాటా కంపెనీ వారు అలాంటి సమస్యలేమి లేకుండా మంచి దిగుబడులు తీయవచ్చు అని కంపెనీవారు రైతులకు రైతు అవగాహన సదస్సు ద్వారా సూచిస్తున్నారు. నాంపల్లి మండలం రేవల్లి ,గ్రామంలో టాటా కంపెనీ వారు రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ రైతు అవగాహన సదస్సులో టాటా సీడ్స్ వేసినా రైతు పగడాల దేవయ్య మాట్లాడుతూ బిగేక్స్ అనే పత్తి విత్తన రకం నేను వేయడం జరిగిందని తెలిపాడు ఎలాంటి చీడపీడ లేకుండా అధిక పూత కాయ పడుతుందని కాయ సైజు పెద్దగా ,గొలుసుకట్టుకాత, 5 పచ్చల కాయలు, ప్రతీ పచ్చలో 8-9 గింజలు కలిగి ఉంటుందని తెలిపాడు ఈ రకమైన విత్తనం నాకు చాలా బాగుందని , ఇలాంటి పెద్దకాయలు ఉన్న పత్తికాయలు ఎప్పుడు చూడ లేదు, చాలా పెద్ద కాయలు ఉన్నాయని వచ్చిన రైతులు అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు అనంతరం కంపెనీ ఏఎస్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు చాలామంది టాటా కంపెనీ వారి పత్తి రకం విత్తనాలను వాడుతున్నారని అన్నింటికంటే పెద్ద సైజు పెద్ద కాయలు మరియు అత్యధిక బరువైన కాయలను కలిగి ఉంటుందని ఐదు పాయలు కలిగి ఉంటుందని తెలిపారు. టాటా కంపెనీ వారి పత్తి గింజలను వాడడం వలన అధిక దిగుబడులతో పాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. రైతు అవగాహన సదస్సులో వివిధ గ్రామాల నుండి దాదాపుగా 200 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు మరియు డిస్ట్రిబ్యూటర్ అయిన శేఖర్ - శ్రీ శివ సాయి ట్రేడర్స్ కొండా మల్లేపల్లి , సబ్ డీలర్స్ : రేవల్లి గిరి తుమలపల్లి మహేష్ ఎండీర్ జెల్ల వెంకటేష్ ,పాల్గొన్నారు

## కోదాడను అగ్రగామిగా తీర్చిదిద్దడమే ఉత్తమ్ దంపతుల లక్ష్యం

### తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకట్ నారాయణ

కోదాడ టౌన్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

గ్రామీణ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఉత్తం దంపతులు శ్రీకారం చుట్టారని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్




పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నూతన రహదారుల నిర్మాణానికి మరమ్మత్తులకు కోట్ల రూపాయల నిధులు కేటాయించినందుకు అభినందిస్తూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కోదాడ ధ్వంసం అయిందని అవినీతి కబ్జాలతో ప్రజలను పీడిచుకుని తిన్నారని తెలిపారు. అభివృద్ధి చేయకుండా అడ్డగోలుగా అక్రమంగా సంపాదించాలని గత టీఆర్ఎస్ నేతలను దుయ్యబట్టారు. పద్మావతి రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి కోదాడ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎక్కడ అభివృద్ధి ఆగలేదని వారు గుర్తు చేశారు. రాజకీయాలకు తావు లేకుండా విమర్శలకు పోకుండా వారు తమ అభివృద్ధి పనితోటే సమాధానం చెబుతున్నారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ తమ మనుగడ కోసమే లేనిపోని ఆరోపణలను చేస్తున్నారని అభివృద్ధి పై చర్చకు వచ్చే దమ్ము వారికి లేదని విమర్శించారు. మాటలతో కాదు పని తోటే సమాధానం చెప్పే నైజం ఉత్తం దంపతులదని , వీరు ఇరువురు ప్రజాక్షేత్రంలో ఉండడం మనకు ప్రాతినిధ్యం వహించడం నిజంగా నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వారి సారథంలో కోదాడ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

## ఊరికి కీడొచ్చిందంటూ.... మూకుమ్మడిగా ఊరు వదిలిన జనం..!

### వరుస మరణాలతో గ్రామ పెద్దల నిర్ణయం... పాటించిన జనం

### సామూహిక వనభోజనాల పేరిట ఊరంతా ఖాళీ అయిన వైనం .. శెట్టిపాలెం లో వింత తంతు

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):

ఆధునిక ప్రపంచం విజ్ఞానంతో... గ్రహాంతర వాసం చేస్తుంది...కానీ మూడు రోడ్ల కూడలిలో



నిమ్మకాయలు దాటలేని నిర్భాగ్యం మరోవైపు వుంది....యావత్ ప్రపంచం అరచేతిలో ఇమిడి పోయేలా... సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుంది....కానీ ఇంకా పల్లెల్లో మూఢనమ్మకాల మూఢత్వం విడనాడటం లేదు... జాతీయ రహదారికి అత్యంత సమీపంలో ఉన్న గ్రామం అది..చుట్టూ పరిశ్రమలు విస్తరించి ఉండగా వాడవాడకు ఎందరో విద్యావంతులు.. మరెందరో ఉద్యోగులు కలగలిసి ఉన్న గ్రామానికి కీడు వచ్చిందంటూ... ఊరు విడిచి వెళ్లిన వైనం...ఏడాది కాలంగా వరుస మరణాలు చోటు చేసుకుంటున్నాయి. వయసు తీరిన వారు కొందరైతే.. మరికొందరు అనుకోని సంఘటనలు, రోడ్డు ప్రమాదాల బారిన పడి మృతి చెందిన వారు ఉన్నారు. ఏడాది కాలంలో 76 మంది మృతిచెందగా అందులో 32 మంది యువకులు, 21 మంది 50 ఏళ్ల లోపు వారు మరో 23 మంది వృద్ధులు ఉన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్య, ఆరోగ్య బారిన పడి యువకులు ప్రతినెల సగటున ముగ్గురిచొప్పున మృతి చెందిన నేపథ్యంలో గ్రామ పెద్దలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గ్రామ దేవతలకు శాంతి కలగజేయకపోవడంతో కీడు ఆవహించి మృత్యు ఘోష వినిపిస్తుందన్న మూఢ విశ్వాసాన్ని బలపరచడంతో ఊరు ఊరంతా ఖాళీ చేసేందుకు సిద్ధపడింది . శ్రావణమాసం సందర్భంగా గ్రామంలో వనభోజనాలు నిర్వహించినప్పటికీ గ్రామస్తులంతా ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించలేదని నిర్ధారణకు వచ్చారు. దీంతో మరో మారు ఊరు వదిలి వన భోజనాలు నిర్వహించుకోవాలంటూ గ్రామంలో టాంటాం సైతం వేయించడం జరిగింది. పెద్దల నిర్ణయానికి కట్టుబడిన వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన చిన్నా పెద్దలంతా గురువారం ఖాళీ చేసి సామూహిక వనభోజనాలకు ఊరు విడిచి వెళ్లారు.

**50 ఏళ్ల ఆనవాయితీ మళ్ళీ కొనసాగింపు :-**

ఇదే గ్రామంలో గత 50వేల క్రితం వరుస మరణాలు చోటుచేసుకున్నట్లు స్థానికులైన పెద్దవారు చెబుతున్నారు. అప్పట్లోనూ గ్రామ పెద్దల తీర్మానం మేరకు సూర్యోదయానికి ముందే ఊరు ఖాళీ చేసి పొలిమేర అవల వంటావార్పు నిర్వహించి కీడు తొలగించుకొని సూర్య అస్తమయం తర్వాత గ్రామంలోకి తిరిగి ప్రవేశించారట అదే తరహాలో ప్రస్తుతం ఊరు ఖాళీ చేసిన ప్రజలు.

కంప్యూటర్ యుగంలోనూ మూఢనమ్మకాలకు గ్రామస్తులు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది అమావాస్య,పున్నమి రోజులతోపాటు ప్రతి వారంలో వచ్చే గురు,ఆదివారాల్లో ప్రధాన కూడళ్ళు వద్ద టెంకాయ, నిమ్మకాయలు,పసుపు, కుంకుమ, బొగ్గులు ఉంచి



బాణామతిని తలపించే విధంగా పూజలు నిర్వహిస్తున్న తీరు ఇక్కడ ప్రత్యక్షమవుతుంది. దీంతో గ్రామం గుండా ఇతర ప్రాంతాలకు వెళ్లే



వాహనదారులు, పాదచారు లు వాటిని దాటేందుకు భయాందోళనలకు గురవుతున్న పరిస్థితి ప్రతి వారం దర్శనమిస్తుంది. మూఢ నమ్మకాలను బలపరుస్తున్న స్థానికులు తమ విశ్వాసాన్ని నిర్ధారించుకునేందుకు ఏకంగా గ్రామాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధపడగా దీనిపై విద్యావంతులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు గ్రామాలలో మూఢనమ్మకాలపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ... మిర్యాలగూడ డివిజన్లో పోలీసులే మూఢనమ్మకాలు పాటిస్తున్నారంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు..

# కలం వీరుడు షోయబుల్లాఖన్ జయంతి

రాయపోల్ మండల
ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టరాజు



**రాయపోల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలంతో ప్రశ్నించిన నికార్సైన కలంవీరుడు షోయబుల్లాఖాన్. నేటి జర్నలిస్టులకు షోయబుల్లాఖాన్ ఎంతో స్ఫూర్తిదాయకమని రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ప్రెస్ క్లబ్ లో షోయబుల్లాఖాన్ 104 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమసమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపనతో షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకొని మొదట షోయబ్ తేజ్ అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, అతని తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచకాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు.తేజ్ పత్రిక తర్వాత మందుముల నర్సింగరావు ఆధ్వర్యంలో వెలువడుతున్న 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రికలో చేరాడు. పాలకవర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను కూడా మూసివేయించింది. తన భార్య, తల్లి ఆభరణాలు అమ్మి 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించాడు. 'ఇమ్రోజ్' అంటే 'నేడు' అని అర్థం. 'ఇమ్రోజ్' దినపత్రిక తొలి సంచిక 1947 నవంబరు 1 వ తేదీన వెలువడిందన్నారు. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాసిన అక్షర వీరుడన్నారు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరని పేర్కొన్నాడు. 'పగటి ప్రభుత్వం - రాత్రి ప్రభుత్వం' పేరుతో 1948 జనవరి 29 న ఒక వ్యాసంలో ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థపై ఎందుకు నిషేధం విధించదు ? అంటూ తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించిన ధైర్యశీలి షోయబుల్లాఖాన్. అలాంటి కలం వీరుడినీ నేటి జర్నలిస్టులు స్ఫూర్తిదాయంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి నర్సింలు, జర్నలిస్టు సభ్యులు మన్నె గణేష్, కనుక స్వామి, ప్రజా సంఘాల నాయకులు లింగం శ్రీకాంత్ నవీన్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తిగుల్‌లో వేద విద్మన్మణి ప్రభాకర్ శర్మ అంత్యక్రియలు

✻ పలువురి ఘన నివాళులు



**జగదేవపూర్, అక్టోబర్17(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ త్రిగుళ్ళ ప్రభాకర్ శర్మ (84) హృద్రోహసంబంధ వ్యాధితో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి దివంగతులయ్యారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో వందల మంది విద్యార్థుల భవిష్యత్తును తయారు చేసిన శర్మ సనాతన వైదిక కార్యక్రమాలలోనూ నిష్ణాతులు. వారి తండ్రిగారైన బ్రహ్మశ్రీ రాజమౌళి శర్మ వద్ద సనాతన వైదిక ప్రతిష్ట కార్యక్రమములను అభ్యసించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని అనేక దేవాలయాలలో వందకు పైగా ప్రతిష్టలు నిర్వహించి ధర్మ వ్యాప్తికి దోహదపడ్డారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఉత్తరాల ద్వారా వచ్చే అనేక ధర్మ సందేహాలకు తన అనుభవంతో ఉచితమైన శాస్త్ర ఆధారమైన సలహాలు ఇచ్చేవారు. పరంపరగా వస్తున్న గురు సేవలో భాగంగా మర్కుకు పాండురంగ ఆశ్రమంలో జరిగే అన్ని విశేష కార్యక్రమాలలో సేవలందించారు.

### ఘన నివాళులు అర్పించిన పలువురు

బ్రహ్మ శ్రీ ప్రభాకర్ శర్మ అంత్యక్రియలు గురువారం తిగుల్ గ్రామంలో నిర్వహించారు. డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఉదయం గ్రామానికి చేరుకుని ప్రభాకర్ శర్మ మృతదేహం వద్ద ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన సేవలను గుర్తు చేశారు. అలాగే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ ఛార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి బ్రహ్మ శ్రీ ప్రభాకర్ శర్మ మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు భానుప్రకాష్ రావు, సుధాకర్ రెడ్డి, ఎల్లయ్య, మాజీ ఎంపిటిసిలు మంజుల మహేందర్ రెడ్డి, కోటయ్య, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, వివిధ పార్టీల సీనియర్ నేతలు దయానంద్ రెడ్డి, ఎల్లు రాంరెడ్డి నివాళులు అర్పించారు. అలాగే పండితులు, పురోహితులు అధిక సంఖ్యలో అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏ లు విడుదల చేయాలి

✻ జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్



**రాయపోల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలలో నూతన ఉపాధ్యాయులను నియమించిన సందర్భంగా గురువారం టిఫిటీఎఫ్ రాయపోల్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన ఉపాధ్యాయులకు టిఫిటీఎఫ్ సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, ఎస్ జి టి ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం ఇస్తానన్న 5000 వేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరి చేసి ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్ డిఏ లు విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. డిఏ లు ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని డిఏ లు పొందడం ఉద్యోగుల హక్కు అని, అంతేగాని ప్రభుత్వాలు ఇచ్చే పండుగల కానుకలు కావు అని, ఒకటో తారీకు నాడు జీతాలు ఇచ్చుడు ఎలాగో ఆరు నెలలకు ఒకసారి డిఏ ఇవ్వడం కూడా ఒక పద్ధతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కనకయ్య, సీనియర్ నాయకులు రాములు, నర్సింలు, గౌడ్, హరీష్ కర్ణాకర్, మెట్టురామ్, వరప్రసాద్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతిని రామారం గ్రామంలో ఘనంగా జయంతి ఉత్సవాలు



**రాయపోల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:** వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని రామారం గ్రామంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి రచించినటువంటి రామాయణాన్ని గుర్తు చేసుకొని కుల సంఘ నాయకులు స్మరించుకున్నారు. వాల్మీకి బోయ సంఘ అధ్యక్షుడు మన్నె రాజు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి అందరి దృష్టిలో చిరస్థాయిగా నిలిచిపోయాడని పేర్కొన్నారు. మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మన్నె రాజు ఉపాధ్యక్షుడు మన్నె శ్రీనివాస్ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

అధికారంలో నిరుత్సాహం చెందవద్దు

**రాయపోల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఆపద సమయంలో ఎల్లప్పుడు అండగా ఉంటుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన యాకటి కిష్టయ్య గత ఆరు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కిష్టయ్యకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ మంజూరు చేసిన రూ. 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ బీమా చెక్కును గురువారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త రణం శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్ తాజా మాజీ ఎంపిటీసీలఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి



✻ ప్రతి హిందువు ఇంటిలో రామాయణ గ్రంథం ఉండాలి

✻ భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత: రామకోటి రామరాజు

**రాయపోల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:** రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని వినూతన కళతో చాయ్ పత్త (టీపొడి) ఉపయోగించి వాల్మీకి అద్భుత రూపాన్ని రూపొందించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రతి హిందువు ఇంటిలో రామాయణ గ్రంథం వుండాలన్నారు. ఇంట్లో అందరూ చదవాలి ముఖ్యంగా యువత చదవాలి రామాయణాన్ని చదవాలన్నారు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే అది రామాయణంతోనే అని అన్నారు. పితృవాక్య పరిపాలన, ఒకే భార్య, ఒకే బాణం, ఒకే మారు అనేది రామాయణం నుంచే వచ్చిందన్నారు. పక్షి దుఃఖం చూసి జాలువారిన శ్లోకంతో బోయవాడు మహాకవి వాల్మీకిగా రూపుదాల్చి అద్భుతమైన రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావులు వాల్మీకి మహర్షి అన్నారు. మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడి దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకు మర్చిపోరన్నారు.

# ఆదర్శ,కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



**జగదేవపూర్, అక్టోబర్17(ప్రజాజ్యోతి)** పెండింగ్ డి. ఏ లు చెల్లించి, కేజీబీవీ ఉపాధ్యాయులు మినిమం టైం స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదులో భాగంగా జగదేవపూర్ మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల, తదితర పాఠశాలను సందర్శించి, ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని వినడాలని, రావలసిన ఐదు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని, 2018 నుండి అమలు చేయాల్సిన పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఉపాధ్యాయ, ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మంజూరు అయిన స్కావెంజర్ నిధుల్ని వెంటనే సంబంధిత పాఠశాలల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు నష్టం చేకూర్చే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు వెంటనే చేకూర్చాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేసే ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ప్రైమరీ పాఠశాల పదివేల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేస్తూ, ఎస్జిటి ఉపాధ్యాయులకు అందరికీ ఎల్ఎఫ్ఎల్ ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డు లేకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లుల్ని వెంటనే మంజూరు చేయాలని కోరారు. సంవత్సర కాలం నుండి జిపిఎఫ్ లోన్స్ , మెడికల్ బిల్స్, గ్రాడ్యుటి పెన్షన్ సంబంధించిన డబ్బులు అన్నిటి కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు రిటైర్ కాగానే రావాల్సిన సౌలభ్యాలు అన్నీ వెంటనే చెల్లించాలని, మూడు సంవత్సరాల బాండ్ లేదా ఆలస్యంగా డబ్బులు రిలీజ్ చేయడం మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని, కుటుంబ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, పోచయ్య, జిల్లా నాయకులు నేతి.శంకర్, తులసిదాస్, సోమాచారి, శ్రీధర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మార్పు..నవ సమాజం సాధ్యం

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దయానంద్ రెడ్డి



**జగదేవపూర్, అక్టోబర్17(ప్రజాజ్యోతి)** ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితం అయ్యారు..నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. కానీ ఇంకా రాజకీయ రంగంలో మాత్రం కొంత వెనుకబాటులోనే ఉంటున్నారు. రిజర్వేషన్ ల పరంగా సతులకు పదవులు రాగా పతులు పెత్తనం చేస్తున్న సందర్భాలు కోకొల్లలు. మహిళలు మారితేనే నవ సమాజం సాధ్యమవుతుంది.. భవిష్యత్ తరాలకు మహిళల మార్పు దిక్సూచిగా కావాలి..ఒక పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుంది అన్నది ఎంత నిజమే..భావితరాల భవిష్యత్ కు మహిళల మార్పు కనువిప్పు కానున్నదనే చెప్పాలి. మహిళలలో కొంత అవగాహన లోపం వల్ల కొన్ని రంగాల్లో నేటికి పోటీ పడలేక పోతున్నారు. వ్యవసాయ పనుల్లో కలుపు తీత పనులకు పరిమితం అయినా మహిళలు ప్రస్తుతం నాగలి పట్టి దుక్కి దున్నే స్థాయికి చేరుకున్నారు. ఇలా వ్యవసాయ పనులన్నీ పురుషులతో సమానంగా చేస్తున్నారు. ఇతర రంగాల్లో కొంత మాత్రమే పోటీ పడుతున్నారు. దీనికి కారణం చదువు లేకపోవడమే..నేటి ఆడ పిల్ల రేపటి ఇంటికి తల్లి..ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు ఇదీ అర్థం చేసుకుని చదువుకున్న ఇల్లు అన్ని రంగాలుగా బాగుపడుతుంది. ప్రస్తుతం ప్రభుత్వాలు కూడా ఇంటికి యజమాని మహిళలనే చేసి పథకాలను వారి పేరు మీదనే అందిస్తున్నాయి. అందుకు మహిళలు మారాలి..నవ సమాజ స్థాపనకు శ్రీకారం చుట్టాలి.

**మార్పు మన నుండే ప్రారంభం కావాలి**

మహిళలు ఆ ఒక్క అడుగు మన గ్రామం తిగుల్ నుండి ప్రారంభించాలని నా అభిప్రాయం. మన గ్రామానికి జిల్లా వ్యాప్తంగా మంచి పేరుంది ఇప్పటివరకు మన గ్రామ మహిళలు చాలా రంగాలలో పనిచేయుచున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మహిళలు తెలంగాణ పోరాట సమయంలోనే వారి భర్తలు ఉద్యమంలో పనిచేయుటకు ఇచ్చిన తోడ్పాటు వల్లనే కీర్తిశేషులు శిలుముల విఠల్ రెడ్డి నర్సాపూర్ గారు, శ్రీ కె నారాయణ రెడ్డి సంగారెడ్డి గారు, ఎంకే మొయినుద్దీన్ మంగోల్ గారు, అలాగే పీర్లపల్లి మల్లారెడ్డి గారు, కామ్రేడ్ యూ సుబోధీర్ గారు, యూసుఫ్ దిన్ గారు పేరుతో పాటు తర్వాత కాలంలో కామ్రేడ్ బాలకృష్ణ రెడ్డి గారు, కాంగ్రెస్ సిరాజుద్దీన్, వారి ఉద్దేశపూర్తిని కొనసాగించినారు. అలాగే తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరుట్ల కమలాదేవి గారు, మెదక్ లో ఆనంద్ బాయ్ గారు, ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని మహిళలకు ఆదర్శంగా నిలిచినారు. పై నాయకులు అందరికీ కూడా వారి సహచరులైన భార్యల సహకారం లేకుండా ఏది సాధ్యం కాలేదు. మహిళలనుకుంటే సాధ్యం కానిది లేదు కానీ తీసుకునే నిర్ణయాలపై పూర్తి అవగాహన అవసరం మన గ్రామం పక్కన బస్వాపూర్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా మొత్తం మధ్యము అమ్మకము బందు చేసి ఎంతో ప్రశాంతంగా ఆ గ్రామం ఉన్నది. ఇది వాస్తవం కానీ మన గ్రామంలో ఇప్పటికే మద్యానికి బానిసలై సుమారు 200 మంది వరకు మహిళలు వితంతువులుగా జీవిస్తున్నారు. వీరి బాధలకు ఎవరు బాధ్యులు విపరీతంగా మద్యం అమ్మకం ప్రోత్సహించిన ప్రభుత్వానికి కాదా అందుకే మహిళలు రాజకీయంగా చైతన్యవంతులై మన గ్రామాన్ని ఆదర్శంగా మార్చుదామని దానికి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎవరి నుండి కూడా ఎలాంటి ప్రతిఫలం తీసుకోకుండా మన విలువైన ఓటును ఇష్టం ఉన్న వారికి వేసి మన చైతన్యము చాటుకుందాం. పోటీ అభ్యర్థులు కూడా వారు ఎన్నికైతే గ్రామానికి ఏమి మంచి పనులు చేస్తారో వారి కార్యాచరణ ఏమిటో అందరూ ఒకే వేదిక పైనుండి ప్రకటించి ఓట్లు అడగాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి మహిళల మద్దతు చాలా అవసరం కాబట్టి మహిళలు ఆలోచించండి.. చర్చించండి.. మంచికి మద్దతు ఇవ్వండి..! ఈ విషయంలో ముఖ్యంగా మహిళా గ్రూపులు నిర్వహిస్తున్న మహిళ సంఘాల నాయకురాలు సంఘ సభ్యులు మార్పులో మీరు భాగస్వాములు కావాలని కోరుతున్నాను. గ్రామానికి మంచి జరుగుతుందని నా ఉద్దేశం. అలాగే మనకు ఎన్నికల్లో నాయకుల ఇచ్చే కొద్దిపాటి డబ్బు తదితర ప్రలోభాలు మన జీవితాలను ఐదు సంవత్సరాలు వారికి తాకట్టు పెట్టిన వారు అవుతాం ఓటు విలువ ఇప్పటికీ మనము గుర్తించకపోవడం బాధాకరం. ఎందుకంటే ఒక వ్యక్తి ఒకసారి ఓటు వేసిన తర్వాత అదే వ్యక్తి మరలా ఓటు వేయాలంటే కోటి రూపాయలు ఇచ్చిన ఓటు వేయనివ్వరు. అంటే మన ఓటు విలువ కోటి రూపాయల కన్నా ఎక్కువ అన్నమాట. కాబట్టి అందరు కూడా ఆలోచించాలి మహిళలు రాజకీయాలను అర్థం చేసుకోలేకపోతే సమాజము బాగుపడదు. ఒక ఇంట్లో మహిళ విద్యావంతురాలు అయితే ఆ ఇల్లంతా విద్యావంతులతో విరాజిల్లుతుంది. ప్రస్తుతము పదవ తరగతి నుండి పై చదువులు చదివిన వారు వారి కుటుంబాల్లో చెప్పండి పక్కవారితో ఈ విషయాలను పంచుకోండి తప్పనిసరిగా మీ సహకారము ఈ అంశంలో ఉంటుందని ఉండాలని ఆశిస్తున్నాను.

# ఘనంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి

**జహీరాబాద్, అక్టోబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం మండల కమల్ పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనగా పౌర్ణమి రోజు వాల్మీకి జయంతి జరుపుకుంటారు. ఈ ఏడాది అక్టోబరు 17న పౌర్ణమి తిథి వచ్చింది. వాల్మీకి మహర్షి పుట్టుక గురించి స్పష్టమైన ఆధారాలు లేవు కానీ కశ్యపుడు - అదితి కుమారుల్లో ఒకరైన వరుణ్ - చార్సి దంపతులకు జన్మించిన కుమారుడు అని చెబుతారు. వాల్మీకి బ్రహ్మ అంశలో జన్మించాడని కొందరు చెబుతారు. దారి దోపిడీలు చేస్తూ, జంతువులను వేటాడి వధించేవాడని. నారదమహర్షి బోధనతో తపస్సు చేసుకునేందుకు ఉపమక్ర మించాడు. ఏళ్ల తరబడి రామనామం జపిస్తూ తపస్సులో ఉండిపోవడంతో చుట్టూ పుట్టలు పెరిగిపోయాయి. పుట్టలను వల్మీకం అంటారు. అలా పుట్టల నుంచి బయటకు రావడంతో వాల్మీకి అని పిలుస్తారు. అరణ్యవాసం, రావణ సంహారం తర్వాత సీత, లక్ష్మణుడితో కలసి శ్రీరామ చంద్రుడు అయోధ్య చేరుకుంటాడు. రాజుగా పట్టాభిషిక్తుడు అవుతాడు. ఆ సమయంలో రాజ్యంలో ప్రజలు కొందరు. లంకలో ఉండి వచ్చిన సీతను రామయ్య ఏలుకుంటున్నాడని మాట్లాడుతారు. ఆ సంగతి తెలిసిన రాముడు సీతమ్మను అడవిలో విడిచిపెట్టి రమ్మని సోదరుడిని ఆజ్ఞాపిస్తాడు. ఈ సమయంలో సీతమ్మకు ఆశ్రయం ఇచ్చింది వాల్మీకి మహర్షినే. లవకుశలు అక్కడే జన్మించారు. దేశం వ్యాప్తంగా వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఉత్తరాది ప్రాంతాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. ఈ రోజు కాషాయవస్త్రాలు ధరించి శోభాయాత్రలు నిర్వహిస్తారు. దాన ధర్మాలు చేస్తారు. రామాలయం, ఆంజనేయుడి ఆలయాల్లో ఈ రోజు వాల్మీకి రామాయణం పఠిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సంగ్రము పాటిల్, ముదిరాజ్ సంగం అధ్యకులు నర్సిములు ముదిరాజ్,పండరి ముదిరాజ్, సంగన్న ముదిరాజ్, పాండు ముదిరాజ్. శ్రీనివాస్ ముదిరాజ్. సిద్దప్ప ముదిరాజ్ బీమన్న ముదిరాజ్, రసన్న ముదిరాజ్, పవన్ కుమార్, ముదిరాజ్, ఈశ్వర్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, రాములు? ముదిరాజ్, ముదిరాజ్ సంగం నాయకులు పాల్గొన్నారు.



## నర్సరీలను సిద్ధం చేయండి

✻ ఎంపీడీవో బి యాదగిరి.

**జగదేవపూర్,అక్టోబర్17(ప్రజాజ్యోతి)** వచ్చే సంవత్సరానికి హరితహారం లో భాగంగా మొక్కలు నాటడానికి ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలను సిద్ధం చేయాలని జగదేవపూర్ మండలం ఎంపీడీవో బి యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి యాదగిరి ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి 3000 నుండి 6000 వరకు మొక్కలను పెంచే విధంగా నర్సరీలను సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యంగా నర్సరీలలో ఈత, తాటి, మునగ, పలు రకాల పూలు పళ్ళ మొక్కలను పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.నాటిన ప్రతి మొక్కను రక్షించేందుకు వాష్ అండ్ వార్డ్స్ ను ఎంపిక చేయాలని అన్నారు. వచ్చే వానకాలానికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలో కలిపి సుమారు 1, 03,500 మొక్కలు నాటే విధంగా నర్సరీలను పెంపకం చేయాలని అన్నారు.హరితహారం లో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి. ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను పూర్తిస్థాయిలో చేయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీల జాబు కార్డులకు ఆధార్ కార్డు తప్పనిసరిగా లింక్ చెపించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో రక్షిత మంచినీరు అందేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని, ప్రతి వాడ పరిశుభ్రంగా ఉండేట్లు ఎప్పటికప్పుడు పారిశుద్య పనులు చేపట్టాలని అన్నారు కార్యక్రమంలో. మండల పంచాయతీ అధికారి ఎండి. ఖాజ మొయినొద్దీన్. ఉపాధి హామీ ఏపీవో శైలజ, ఈసి సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చిన్న వయసులో పుల్లయ్య మరణం కుటుంబానికి తీరని లోటు

-మండల పార్టీ అధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్ మాజీ సర్పంచ్ లీలాదేవి వెంకటేశం



**తొగుట అక్టోబర్17( ప్రజా జ్యోతి ):** మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పుల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పంది రాజు గారు ఆ కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వాళ్ళ కుటుంబానికి ఏళ్ల వేళలా తోడు ఉంటాం అని హామీ ఇచ్చారు పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి సీనియర్ నాయకులు బెజ్జనబోయిన రాములు, పోతరాజు రవీందర్ ఏళ్ళం,కళేపు రాజు,స్వామి చరణ్,మురళీ,యువజన నాయకులు ప్రశాంత్ తదితరాలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

✻ మాజీ ఎంపిటిసి కంకణాల నర్సింలు



**తొగుట అక్టోబర్ 17( ప్రజా జ్యోతి):** బాధిత కుటుంబానికి అండగా ఉంటాం మాజి ఎంపీటీసీ కంకణాల నర్సింలు అన్నారు తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పుల్లయ్య మరణించడం చాలా బాధాకరం చిన్న వయసులో మరణించడం కుటుంబానికి తీరని లోటు వారి కుటుంబాని పరామర్శించి వారికి ఆర్థిక సాయం 2500 చేయడం జరిగింది అలాగే కత్తుల రమేష్ వారి కుటుంబానికి 2000 ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో సందీప్. ప్రశాంత్. భీమరి స్వామి. ఈప్ప స్వామి. బండారు సత్తయ్య. ఎర్రోళ్ల చంద్రం. తదితరులు పాల్గొన్నారు

## పరిగి పట్టణంలోని 3వ వార్డులో బీజేపీ సభ్యత్వ నమోదు

పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):
బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పరిగి పట్టణ కేంద్రంలోని 3 వార్డులో గురువారం బిజెపి పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి వార్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో బిజెపి నాయకుల తోపాటు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవ్వడానికి ప్రతి ఒక్కరు




బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. పరిగి నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వ నమోదు మూడో వార్డు నుంచి మొదటి స్థానంలో ఉండే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, పరిగి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షులు సౌందర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, జిల్లా కార్యదర్శి పెంటయ్య, జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ శ్రీశైలం, పరిగి పట్టణ కోశాధికారి జైశ్రీరామ్, బీజేవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, బిజెపి నాయకులు ఎస్వి శీను, బూత్ అధ్యక్షులు అరుణ్, వినయ్, యువమోర్చా నాయకులు సాయికిరణ్ గారు, శివ కుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి తో కలిసిన శిక్షణ ఫౌండేషన్ మెంటర్ రమేష్

పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):
పరిగి మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎం గోపాల్ ను శిక్షణ



ఫౌండేషన్ మెంటర్స్ రమేష్ తోపాటు కవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు విద్యాధికారితో గత సంవత్సరం విధంగానే ఈ సంవత్సరం కూడా శిక్షణ ఫౌండేషన్ కు సలహాలు సూచనలు ఇస్తూ మరింత సహకారం అందించాలని కోరారు.

## ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలలపై విద్యాశాఖ నిర్లక్ష్యం వీడాలి

-యూఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి

తాండూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:- ప్రభుత్వ అనుమతి లేకుండానే కొనసాగిస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలని యూఎస్ఎఫ్ఐ వికారాబాద్




జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి విద్యాశాఖ అధికారులను కోరారు . గతంలో మండల విద్యాధికారి జారీ చేసిన నోటీసులకు కూడ సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆల్మాస్ ఇంటర్ నేషనల్ పాఠశాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని పాఠశాలను సీజ్ చేయాలని కోరారు. అదేవిధంగా శాలివాహన డిగ్రీ కళాశాల ఎదురుగా కొనసాగుతున్న అభ్యాస్ పాఠశాలకు కూడా ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతులు లేవని పాఠశాలను కేవలం ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేసి సంపాదించడం కోసమే నడుపుతున్నారని విమర్శించారు. అంతే కాకుండా విద్యార్థులను ఇతర ప్రాంతాల నుండి తరలించేందుకు ఏర్పాటుచేసిన వ్యాన్ కు కూడా ఎలాంటి అనుమతులు లేవని వాహన ఫిట్నెస్ కూడ లేకుండా నడిపిస్తున్న వాహనాన్ని (ఆర్టీఏ) రవాణాశాఖ అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రపంచంలోనే వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయులు

శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి
వాల్మీకి తోనే శ్రీరాముడు ఆ స్థాయికి ఎదిగారు
ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు...పాల్గొన్న కాంగ్రెస్ నేతలు...

కూకట్ పల్లి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :
శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. రంగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన



శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ, వాల్మీకి సోదరులకు వాల్మీకి మహర్షి జయంతి తెలుపుతూ ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించారని, మనం ఏదో సందర్భంలో రామాయణం గురించి ఆ సీతారాముల గురించి ప్రపంచానికి తెలియజేశారు. అలాంటి మహర్షి జయంతి ఒక పండగ వాతావరణం నెలకొంటుందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని అనుగ్రహం ఉన్నప్పుడే మనం ఏ పని చేసినా ఆ పనిలో విజయం కలుగుతుంది తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వాల్మీకి మహర్షి ఆశీస్సులతో ఉండాలని శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, పొడుగు అప్పారావు, వాల్మీకి అసోసియేషన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

-సిఐటియు జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ

పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో మినీ నుండి మెయిన్ అయిన 4000 మంది అంగన్వాడి టీచర్లకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని పరిగి



సిడిపిఓ ఆఫీస్ ముందు గురువారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ వీరికి పూర్తి వేతనం చెల్లించే విధంగా ఆర్థిక శాఖ ట్రెజరీలో అప్డేట్ చేయాలని వీరికి హెల్పర్స్ ను నియమించడంతో పాటు కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా మినీ అంగన్వాడీ టీచర్లను 2024 జనవరి 1 నుండి మెయిన్ అంగన్వాడి టీచర్ గా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మా బతుకులు ఇప్పటికైనా బాగుపడే అవకాశం లభించిందని వెట్టి చాకిరి నుండి విముక్తి అయ్యామని పెరిగిన వేతనం మూడు నెలలు మాత్రమే ఇవ్వడం జరిగిందని, అంతలోనే మళ్లీ ఐదు నెలల నుంచి మినీ అంగన్వాడి వేతనమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఆలోచన చేసి మెయిన్ టీచర్లకు ఇచ్చే వేతనం 13650 మినీ టీచర్లకు ఇవ్వాలని రిటర్మెంట్ అయినటువంటి అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు ఇవ్వాలని విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నరసమ్మ, పరిగి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మంజుల, స్వరూప తోపాటు మినీ టీచర్లు శ్వేత, నిర్మల, కమలదేవి, శాంతి, సునీత, రుకీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడీల సమస్యలు పరిష్కారించండి

-పెండింగ్ లో వేతనాలు వెంటనే చెల్లించాలి: సీఐటీయూ డిమాండ్

తాండూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి :
నియోజకవర్గంలో కొనసాగుతున్న మినీ అంగన్వాడీ కేంద్రాల సమస్యలు వెంటనే పరిష్కారించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో తాండూర్ ఐసిడిఎస్ తాండూర్ ఏసీడిపిఓ శ్రీలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్స్ ను 2024 జనవరి 1 నుండి మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అయినా కూడా ఎందుకు జపం జరుగుతుందని ప్రశ్నించారు . సుమారు 4 వేల మంది అంగన్ వాడీ టీచర్స్ తో వెట్టి చాకిరీ చేస్తున్నారని విమర్శించారు. మార్చి, ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ 5 నెలలకు సంబంధించిన వేతనాలు గతంలో మినీ అంగన్వాడీ కేంద్రాలకు ఇచ్చే వేతనాలనే చెల్లించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న టీచర్లు అందర్నీ మెయిన్ టీచర్స్ గా గుర్తించించి న్యాయం చేయాలని కోరారు. చాలు చాలని వేతనాలతో అందరితో సమానంగా విధులు నిర్వహిస్తున్న మినీ అంగన్వాడి కేంద్రాలకు సైతం సమాన వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ నాయకులు యు. బుగ్గప్ప, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి బేబిరాణి, మినీ అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, లలిత,



మంగ్లీబాయి, తదితరులు ఉన్నారు.

## సిఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికి కేటాయించండి

-జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని కోరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి.

పటాన్ చెరు/అక్టోబర్17(ప్రజాజ్యోతి)
పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని పరిశ్రమల నుండి



కేటాయించబడిన సి.ఎస్.ఆర్ నిధులను స్థానిక గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను ఎమ్మెల్యే కలిసి పలు అంశాలపై విజ్ఞాపన పత్రం అందించారు. ప్రధానంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, పటాన్ చెరు మండలాల పరిధిలో గల వందలాది పరిశ్రమలు తమ లాభాల్లో కొంత భాగాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కి కేటాయించి, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ నిధులను స్థానిక అభివృద్ధికి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కేటాయించడం మూలంగా, పరిశ్రమలకు భూములు అందించి కాలుష్యం మూలంగా ఇబ్బంది పడుతున్న స్థానిక గ్రామాల ప్రజలు అభివృద్ధికి దూరం అవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో.. పరిశ్రమలు నెలకొల్పిన గ్రామాల పరిధిలోనే సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు రాక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నూతన పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్ లు ముందుకు రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందని తెలిపారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు ఆయన మీడియా కు తెలిపారు.

## ప్రజల సంక్షేమమే,కాంగ్రెస్ ప్రభుత్వ అంతిమ లక్ష్యం: వి.జగదీశ్వర్ గౌడ్

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం,రాష్ట్ర ప్రజా సమస్యల సమస్యలను పరిష్కరిస్తాం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ దీపదాస్ ముంషి,టీపీసీసీ



అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గురువారం గాంధీ భవన్ నందు నిర్వహించిన సమావేశంలో జీహెచ్ఎంసి నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర పూజిత గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,రానున్న రోజుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురేస్తామని తెలిపారు,ప్రజా వినతులు ఆలకించడం,వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని,ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతున్నామని,మౌళికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తెలిపారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ పి జి ఆర్ స్టేడియం వద్ద బీజేవైఎం నాయకులు ఫిరంగి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన




భారతీయ జనతా పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని అక్కడ ఉన్నటువంటి స్థానికులకు సభ్యత్వాలు నమోదు చేయించి నియోజవర్గ ముఖ్య నాయకులు విధిగా 500 వందలకు మించకుండా సభ్యత్వ నమోదు చేపట్టాలని,రాష్ట్రంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం నమోదు కార్యక్రమంలో ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి రోజురోజుకీ ఆదరణ పెరిగి స్వచ్ఛందంగా ప్రజలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రవి కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శాంతి భూషణ్ రెడ్డి, రాజు సుధాకర్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం లో శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు

-పాల్గొన్న చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య

పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణ కేంద్రంలోని పురపాలక కార్యాలయంలో గురువారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలతో పాదపద్మాములకు




నమస్సుమాంజలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మర్యాద పురుషోత్తముడు శ్రీరామచంద్రుడి చరిత్రను తన రామాయణం ద్వారా సకల మానవాళికి అందించిన మహనీయులు వారికి ఇవే మా పాదాభివందనములు అవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రవీంద్ర, వెంకటేష్, పురపాలక అధికారులు, మేనేజర్ నరేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ దశరథం, జూనియర్ అసిస్టెంట్స్, పురపాలక, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకలు తప్పనిసరి వేయించాలి

జిల్లా పశు వైద్య అధికారి సదానందం

మోమిన్ పేట్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):
మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో పశువులకు



గాలికుంటు టీకాలు వేయడం జరిగింది సీజన్లో వచ్చే అనారోగ్యాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా పశువులకు జిల్లాలోని అన్ని గ్రామాలలో పాడి పశువులన్నిటికీ తప్పనిసరిగా టీకాలు వేస్తామని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సదానందం తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ గీత సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

## అంగన్వాడి స్కూల్ కు రూపురేఖలు మార్పు

మోమిన్ పెట్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)
అంగన్వాడి స్కూల్ లకు రూపురేఖలు మార్చుట వలన కొత్త కళ వచ్చిందని అంగన్వాడీ టీచర్స్ అన్నారు పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో





అంగన్వాడి స్కూల్ లకు రూపు రేఖలు మారడం వలన కొత్త కళ వచ్చిందని అన్నారు కలర్ వేయడం రంగులు పెట్టడం పిల్లలకు ఆట వస్తువులు భవనం పారిశుభ్రత టాయిలెట్స్ అన్ని సౌకర్యాలతో అంగన్వాడి స్కూలు పరిశుభ్రత చేయడం జరిగిందని వారు అన్నారు అంగన్వాడి స్కూల్లో పరిశుభ్రంగా ఉండాలని త్రాగునీళ్లు స్వచ్ఛమైన నీరు అందించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ దుర్గం చెరువు. %ూ% ఫస్ట్ సెంటరు మంగమ్మ టీచర్ ఆయమ్మ లక్ష్మి రెండో సెంటర్. %ూ% రాములమ్మ టీచర్ ఆయమ్మ అనసుజా గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలపై విద్యాధికారుల మొండి వైఖరి వీడాలి

స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి
:ఏఐఎస్ఎఫ్.అధ్యక్షులు నరేష్ రాథోడ్ డిమాండ్

నందిగామ, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):
విద్యా సంవత్సరం మొదలయ్యి నాలుగు నెలలు నిండిన గానీ ఇప్పటివరకు విద్యార్థులకు వారి రూల్ నంబర్స్ లను పాఠ్యపుస్తకాలు ఇంకా అందించలేరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు షాద్ నగర్ ఏఐఎస్ఎఫ్.అధ్యక్షులు నరేష్.ఘోరంగా గతంలో కన్నా ఈ విద్యా సంవత్సరం విద్యార్థి ఫీజులను ఏకంగా 500 రూపాయలు పెంచడం సరికాదన్నారు. బిఏ బీకాం బీఎస్సీ బి జెడ్ సి.గ్రూపు విద్యార్థులకు ఏకంగా ట్యూషన్ ఫీజులు,స్పెషల్ ఫీజులు,అడ్మిషన్ ఫీజులు,ఎగ్జామ్స్ ఫీజులు అని విద్యార్థుల నుండి వేలకు వేళల్లో ఫీజులు వసూలు చేయడం అన్యాయమని అన్నారు.గత సంవత్సరంలో విద్యార్థులు అప్లై చేసుకున్న స్కాలర్షిప్ బకాయిలు చెల్లించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా,ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలను నెరవేర్చకపోతే విద్యార్థి లోకంతో ఎమ్మెల్యే షాంపు ముట్టడి చేస్తామని షాద్ నగర్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు నరేష్ రాథోడ్ అన్నారు.



## జంబు ద్వీప మహా కవి ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

*జమ్మికుంటలో కరపత్రాల ఆవిష్కరణ
*టిజిపిఎ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట, అక్టోబర్17( ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లో అక్టోబర్ చివరి వారంలో అత్యంత వైభవంగా జంబు ద్వీప మహా కవి చక్రవర్తి ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా జమ్మికుంట పట్టంలోని టి జి పి ఎ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ నివాసంలో బుధవారం కరపత్రాల ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ జంబు ద్వీప మహా కవి చక్రవర్తి ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణ కు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కవులు కళాకారులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు, బహుజన మేధావుల కళా సంఘాలు, సాహితీవేత్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎర్ర ఉపాళి విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఎర్ర ఉపాలి కుమారుడు ఎర్ర సూర్య నేనే, ప్రముఖ పాటల రచయిత సింగర్ మచ్చ దేవేందర్,ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా ఊకంటి మల్లాచారి



**ఇల్లందకుంట, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి** ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామానికి చెందిన ఊకంటి మల్లాచారిని హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్య క్షులుగా రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా మల్లాచారి మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మోతే ఎల్లారెడ్డి, ముఖ్య సలహాదా రుడు ఓరుగంటి ఆనంద్, కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమార స్వామి,మండల బాధ్యులకు, జిల్లా నాయకులకు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి కృతజ్ఞతలు తెలపారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

* నారోజు రాకేష్ చారి బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు



**చిగురుమామిడి అక్టోబర్ 17 ప్రజాజ్యోతి** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు లతో కలసి డిఆర్ఓ గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని 2021-22 సంవత్సరం నుండి జిల్లా బీసీ సంక్షేమ శాఖలో 114 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.కళాశాలల యామాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. దీనితో చివరి సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని అన్నారు.గత మూడు సంత్సరముల నుండి స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం మాత్రం నిధులు విడుదల అని ప్రకటన ఇస్తుందే తప్ప అవి కళాశాలలకు మాత్రం రావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ మాటలు కోటలు దాటుతాయి తప్ప చేతలు మాత్రం గడప దాటటం లేదని ఎద్దేవా చేశారు. వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థులను అలాగే యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోయిని ప్రశాంత్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారం.

* ఎన్పిడిసిఎల్ పెద్దపల్లి జిల్లా ఎస్ఇ బొంకూరి సుదర్శన్

**రామగిరి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారం చేయడం జరుగుతుందని ఎన్పిడిసిఎల్ పెద్దపల్లి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ అన్నారు. గురువారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో విద్యుత్ సమస్యలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే పాత ఎల్టి లైన్ తరచుగా తెగిపోనుందని పలువురు ఎస్ ఈ దృష్టికి తీసుకుపొగ పాత ఎల్ టి లైన్ స్థానంలో కొత్త వైర్ వేయడం జరుగుతుందని సుదర్శన్ తెలియజేశారు. ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అటువంటి సమస్యలను తమ సిబ్బందిచే వెను వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి పొలం బాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పోలాలపై వైర్లు లూప్ ఉన్నచో తమ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే తమ ధ్యేయమని ఎస్ ఈ ,అన్నారు. లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి మరికొన్ని సబ్స్టేషన్లు వేయడం జరుగుతుందని అలాగే ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచడం జరుగుతుందని అన్నారు. గృహలక్ష్మి అర్హులైన వారందరికీ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయన వెంట టెక్నికల్ డిఈ బి.రవి, సబ్ ఇంజనీర్ సతీష్, లైన్ మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి ) :** పెద్దపల్లి జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీలు గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14, 17 బాల బాలికల వాలీబాల్ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను జిల్లా డీవైఎస్వో సురేష్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు తదితరులు క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డివైస్ ఓ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ క్రీడల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. సుల్తానాబాద్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లు అని, గెల్లు మధుకర్ ఖో ఖో క్రీడలో అంతర్జాతీయస్థాయిలో ఆడి మన సుల్తానాబాద్ కు పెద్దపెల్లి జిల్లాకు మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చాడని, విద్యార్థులు క్రీడల పై దృష్టి



సారించి జిల్లాకు పలు పథకాలు సాధించాలని సూచించారు. మన రాష్ట్రంలో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని,ఉన్నత ఉద్యోగాలతో పాటు ఖరీదైన ఇళ్ల స్థలాలు మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. సాయంత్రం కాలంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మూస్త్యాల రవీందర్, పెద్దపల్లి పేట అధ్యక్షుడు సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, పేట రాష్ట్ర బాధ్యులు శోభ, కాంప్లెక్స్ హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, సీనియర్ క్రీడాకారుడు కుమార్ కిషోర్, జోనల్ కార్యదర్శులు లక్ష్మణ్, మాధురి, కడారి రవీందర్, ఫిజికల్ డైరెక్టర్స్ దాసరి ప్రసాద్, ప్రణయ్, సంధ్య, ఆసియా, హరికృష్ణ, రాజేందర్, సత్యం, విష్ణు, అజ్జు, కుమార్, శ్రీనివాస్, కొమురయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నౌక్రీ దో, నషా నహీ ప్రచారంలో ఎన్ఎస్యుఐ నాయకులు




### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ డిల్లీ కి పిలుపు
### జమ్మికుంట నుండి తరలివెల్లిన నాయకులు

**జమ్మికుంట, అక్టోబర్17( ప్రజా జ్యోతి):** యువతలో మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని పరిష్కరించడానికి ఇండియన్ యూత్ కాంగ్రెస్ నౌక్రీ దో, నషా నహీ పేరుతో ప్రచారాన్ని డిల్లీ లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పిలుపుమేరకు జమ్మికుంట పట్టణం నుండి ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయని ఉద్యోగ వాగ్దానాలను విమర్శిస్తూ గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం యువకులను విద్యార్థులను మోసం చేస్తు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి పది సంవత్సరాలు గడిచిన కోటి ఉద్యోగాలు ఇవ్వలేదని,10 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం 20 కోట్ల ఉద్యోగాలు యువతకు బాకీ ఉందని, అసమర్థ బీజేపీ ప్రభుత్వం రెండు కోట్ల మంది విద్యార్థులకు ఈ పది సంవత్సరాలలో పేపర్ లీకులతో, విద్యార్థి జీవితాలను నాశనము చేయడమే కాకా దేశంలో యువకులకు నిరుద్యోగులకు మాదకద్రవ్యాల ను అందు బాటులోకి తీసుకువచ్చి వారి జీవితాలను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు..భారతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశంలోని యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి నౌక్రీ దో, నషా నహీ అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించిందని తెలిపారు.. దేశంలో మారకద్రవ్యాల వినియోగం ఇదేవిధంగా కొనసాగినట్లయితే ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి తను విలువగానే పెద్ద సంఖ్యలో హాజరైన ఎన్ఎస్యుఐ నాయకులకు యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, మాజీ అధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్, ఉమ్మడి సందీప్, అభిజిత్ యాదవ్, ఆదర్శ్, ప్రవీణ్, ముజ్జు, పవన్, సంతోష్, సతీష్, వినయ్ పటేల్, సద్దాం, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు..




**జమ్మికుంట,అక్టోబర్17( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, సీనియర్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా వారు వాల్మీకి గొప్పతనాన్ని తెలుపుతూ పేదరికంలో ఉన్నప్పుడు చేసిన తప్పులను తెలుసుకొని సన్మార్గంలో నడిచిన మొహోన్నతమైన వ్యక్తి వాల్మీకి అని దొంగ నుండి పవిత్ర గ్రంథం రామాయణాన్ని రచించించిన మహోన్నత వ్యక్తిగా మారాడని వారు కొనియాడారు...తీవ్ర కరువు వచ్చి కుటుంబ పోషణ లేని సమయంలో రత్నాకరుడు భార్యాబిడ్డలను పోషించుకోవడానికి అడవి మార్గంలో ప్రయాణించే వారిని దారికాచి దోచుకునేవాడని..అదే సమయంలో నారద మహర్షి రత్నాకారునితో నీవు చేసే పాపములో నీతో పాటు నీ భార్య పిల్లలు కూడా పాపం చుట్టుకుంటుందని చెప్పడంతో ఒక్కసారిగా మనసు మార్చుకొని పాప నివృత్తి కోసం నారద మహర్షిని ఉపాయం అడగగా రామ నామాన్ని జపిస్తూ తపస్సు చేసుకోమన్నాడని,బోయవానికి రామ నామం పలకడానికి నోరు తిరగక మరా మరా అనడం మొదలు పెడతూ.. వేగంగా మరా మరా అని పలికితే అదే రామ నామ తారక మంత్రంగా మారిందని తెలిపారు.. ఇలా కొన్ని సంవత్సరాలు పాటు ధ్యానం చేస్తూ బోయవాడు ప్రాపంచిక స్పృహ లేకుండా తపస్సులో మునిగిపోయాడని,కొంత కాలానికి అతని చుట్టూ చీమలు పుట్టలు పెట్టేసి పూర్తిగా పుట్టలో మునిగిపోయిన రత్నాకరుని వెతుక్కుంటూ అతని భార్య పిల్లలు వచ్చేసరికి పుట్ట మధ్యలో కనిపించాడని,పుట్టాను సంస్కృతం భాషలో వాల్మీకం అంటారని, దాని నుండి బయటపడ్డ రత్నాకరుడు ఆనాటి నుంచి వాల్మీకి మహర్షిగా మారాడని అన్నారు.. అక్షర జ్ఞానం లేని రత్నాకరుడు సంస్కృతంలో రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్లు బొంగొని వీరన్న, బచ్చు శివ శంకర్, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధ సదానందం, పిట్టల శ్వేతా రమేష్, మొలుగూరి దిలీప్ లతో పాటు మున్సిపల్ ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



**హుజురాబాద్,అక్టోబర్17( ప్రజాజ్యోతి):** హుజురాబాద్ మండలం లోని పోతిరెడ్డి పేట గ్రామంలో పోచమ్మ తల్లి నాభి శిల భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్ల నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా పోచమ్మ తల్లిని గ్రామ నలువీదులలో ఊరేగించి అంగరంగ వైభవంగా ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించినారు.. ఇట్టి ఉత్సవ కార్యక్రమములో చిన్నారులు, మహిళలు అమ్మవారు ల పాటలకు నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగించారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ బీసీ నాయకులు పెన్షనర్ సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పట్నం నుండి పల్లె వరకు ప్రజలందరూ తండోపతండాలుగా తరలివచ్చి పోతిరెడ్డిపేట పోచమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లిస్తున్నారని,పోచమ్మ తల్లి అందరిని ఆయురారోగ్యములతో సుఖశాంతులతో చూడాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.. అమ్మవారి ఉత్సవ కార్యక్రమాలను ఇంతకంటే ఘనంగా ఎల్లప్పుడూ నిర్వహించాలని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించినారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, కమిటీ చైర్మన్ మూలచంద్రశేఖర్ రెడ్డి, సందేల వెంకన్న, రాజు,మంతెన సురేందర్, డాక్టర్ మామిడి రమేష్, కమిటీ సభ్యులు తంగేపల్లి సమ్మయ్య, సందుపట్ల రాజేందర్, జూపాక కృష్ణమూర్తి, పైడిపల్లి శ్రీనివాస్, కొండూరి సమ్మయ్య, బొల్లవేణి శంకర్, వెన్నంపల్లి నాగరాజు, గాజే పోచయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా పోటు మల్లారెడ్డి నియామకం

* రెడ్డిల హక్కుల సాధనకు కృషి చేస్తా..
* ధన్యవాదాలు తెలియజేసిన పోటు మల్లారెడ్డి..



**చిగురుమామిడి అక్టోబర్ 17(ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక సమావేశంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డిని నియమిస్తూ రెడ్డి సంఘాల జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని పోటు మల్లారెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పోటు మల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్డి హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని,రెడ్డి సంఘాల అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని మల్లారెడ్డి తెలిపారు.రానున్న కాలంలో రెడ్ల కష్టాలలో,ఆపదలో పాలుపంచుకుంటానని పోటు మల్లారెడ్డి చెప్పారు.రెడ్డి సంఘం సభ్యులు సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తానని చెప్పారు.తన నియామకానికి కృషి చేసిన సంఘం పెద్దలకు మల్లారెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,సంజీవ రెడ్డి,పన్యాల వాసుదేవారెడ్డి,జంగా రాజిరెడ్డి సంధి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ జంగిలి రమేష్‌కి మాతృ వియోగం



**రామగిరి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన, హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న జంగిలి రమేష్ తల్లి జంగిలి అమృత మ్మ (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధడుతున్న అమృతమ్మ చికిత్స తీసుకుంటూ తుది శ్వాశ విడిచారు. గురువారం గ్రామంలో అంత్యక్రియాలు జరుగగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు గంట వెంకట రమణా రెడ్డి,అరెల్లి కొమురయ్య గౌడ్, కొట్టే సందీప్, కొలిపాక సత్తయ్య, పీవీరావు, తన్నీరు ప్రదీప్, పాలేటి రవి, తాటి.రవీందర్, బంక్ మల్లేష్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొనీ వీడ్కోలు పలికారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సాయం



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కరీంనగర్ లోని రిషి కాన్వెంట్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న పేద విద్యార్థిని సాత్వికస్కూల్ ఫీజు కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు మాట్లాడుతూ 2016 సంవత్సరం నుంచి పేద కుటుంబానికి చెందిన సాత్విక స్కూల్ ఫీజు కోసం పదివేల రూపాయలను ఆర్థిక సాయం కింద అందజేస్తున్నామని పేర్కొన్నారు. తమ క్లబ్ తరఫున పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. పేద ప్రజలకు తోచిన విధంగా తమ క్లబ్ తరఫున సహాయ సహకారాలు అందిస్తున్నామని వివరించారు. సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ముందు కెళ్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సైతం తమ క్లబ్ తరఫున విస్తృతంగా సేవ కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు ముక్క శరత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మ్యాడం శివకాంత్, కోశాధికారి బట్టు వినోద్, పిఆర్ఓ ఎలగందుల మునీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కృష్ణ చైతన్య నియామకం



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మెతుకు కృష్ణ చైతన్యను నియా మకం చేసినట్లు తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వరుల గౌతం కుమార్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ లో జరిగిన పద్మశాలి సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో కృష్ణ చైతన్యకు నియామక పత్రం అందజేశారు. జిల్లా యువజన సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, సంఘ అభివృద్ధికి విశేషంగా కృషి చేశాడని, వారి సేవలను గుర్తించి ఉపాధ్యక్షుడిగా నియామకం చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియా మకమైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెతుకు కృష్ణ చైతన్య మాట్లాడు తూ తన సేవలను గుర్తించి తన నియామకానికి సహకరించిన పద్మశాలి సంఘం జిల్లా నాయకులు,యువజన సంఘం నాయ కులు కృతజ్ఞతలు తెలిపారు.



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇటిక్యాల గ్రామానికి అనేక అభివృద్ధి పనులు చేశారని, ఆదర్శ మోడల్ స్కూల్ పిల్లల అవస్థలను గమనించి ఫిబ్రవరిలోనే ప్రతిపాదనలు పంపారని, ప్రభుత్వం తో 64 లక్షల రూపాయలు శాంక్షన్ తీసుకువచ్చినందున పాలాభిషేకం చేస్తున్నామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ టీచర్ల నుండి మెయిన్ టీచర్ గా పదోన్నతి పొందిన వారికి పూర్తి జీతం చెల్లించాలి

భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :

మినీ టీచర్ నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ప్రాజెక్ట్ సిఐటియు నాయకులు లలిత,సావిత్రి మాట్లాడుతూ మినీ టీచర్ల నుంచి మెయిన్ టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చినప్పటికీ ఒక నెల పూర్తి జీతం ఒక నెల సగం జీవితం చెల్లిస్తూ వర్కర్లను తీవ్ర మనోవేదనకు ప్రభుత్వం గురి చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదు నెలలుగా సగం జీవితం చెల్లిస్తూ ప్రభుత్వం ప్రమోషన్ పొందిన టీచర్లను మోసగిస్తుందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కుల్ని సైతం ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకుండా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లను ప్రభుత్వం ఇబ్బందులపాలుజేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంప్రమోషన్ పొందిన



వారందరికీ ప్రతి నెల పూర్తి జీతం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉంచిన సగం జీతాన్ని కూడా వెంటనే చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సమస్యను పరిష్కారం చేయాలని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన కురిసినట్టే ఉందని విమర్శించారు .ఇప్పటికైనా స్పందించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ నవ్యశ్రీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రైకార్ పథకం కింద నిరుద్యోగ యువకులకు వాహనాలు పంపిణీ

భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :

ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ట్రైకార్ గ్రామీణ రవాణా పథకం కింద అర్హులైన నిరుద్యోగ గిరిజన యువకులకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం వాహనాలను పంపిణీ చేశారు. చర్ల మండలానికి చెందిన చుంచుపల్లి అశోక్, చిక్కాల



సంతోష్కుమార్లకు, ములకలపల్లి మండలానికి చెందిన నరేష్లకు ఈ వాహనాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని జీవనోపాధి పెంపొందించుకోవాలన్నారు. వాహనాలు పొందిన లబ్దిదారులు ఖాళీగా ఉంచకుండా మీ గ్రామాల్లో సీజన్లను బట్టి వడ్లు, పత్తి, పాల వ్యాపారాలకు వాడుతూ ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ దేవిద్రాజ్, ఇన్చార్జ్ ఎస్వో భాస్కర్, డీఎస్ఈవో ప్రభాకర్రావు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ అభ్యర్థులకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :



2024-25 విద్యాసంవత్సరానికి గాను ఖమ్మం రీజియన్ లో గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయడానికి గెస్ట్ ఫ్యాకల్టీ(భోదన సిబ్బంది) కోసం అర్హులైన అభ్యర్ధుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం తెలిపారు. పీజీలో 55శాతం ఎన్ఐటీ/ఎస్ఈటీ/పీహెచ్ఎలో ఏదైనా అర్హత కలిగి ఉండాలని, ఆ అర్హతలున్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఖమ్మం రీజియన్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలుగు-2, ఇంగ్లీష్-1, కెమిస్ట్రీ-1, జువాలజీ- 2(01 పీటీ), కంప్యూటర్ సైన్స్-2(1పీటీ), కామర్స్-3, ఎకనామిక్స్-1, హిస్టరీ-1 మొత్తం 13 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. 18వ తేదీ నుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం, భద్రాచలంలో కార్యాలయ పనివేళల్లో మాత్రమే దరఖాస్తులను సమర్పించాలని, దరఖాస్తుఫారం ఖరీదు రూ.100, అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులు, డెమో ఆధారంగా ఎంపిక జరుగుతుందని పీవో తెలిపారు. పూర్తి వివరాలకు 9949723291ని సంప్రదించాలని పీవో కోరారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి పీవో ఆర్థికసాయం

భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :

సత్తుపల్లిలోని గుడిపాడుకు చెందిన రాజని శివభార్గవి. నీట్ పరీక్షలో ఆలిండియా 282756 తెలంగాణ స్టేట్లో 7146, ఎస్టీ కోటాలో 567 ర్యాంకు సాధించి రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని పట్నం మహేందర్రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన శివభార్గవిని ఐటీడీఏ



కార్యాలయంలోని తన చాంబర్లో ప్రత్యేకంగా అభినందించి గురువారం ప్రోత్సాహక నగదుగా రూ.50వేల చెక్కును అందజేశారు. భార్గవి తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చినందుకు, చదువులో తన ప్రతిభను కనబర్చిన భార్గవిని పీవో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి దేవిఫ్రూజ్, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :

ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వశక్తితో నిరుద్యోగ గిరిజన యువత కుటీర పరిశ్రమలతో ఆర్థికంగా ఎదగాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్లో టేకులపల్లి మండలంలోని నిరుద్యోగ గిరిజన యువతులకు రూ.9.90లక్షల సబ్సిడీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి రూ.16లక్షల అంచనాతో సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ నెలకొల్పుకుని తయారుచేసిన నాప్కిన్లను మహిళా గ్రూపుల ద్వారా అమ్మకాలు జరిపి లబ్ధిపొందుతున్నారని అభినందించారు. ఈ యూనిట్ ఏర్పాటుకు రూ.16లక్షలు ఖర్చవుతుండగా రూ.9.90లక్షలు సబ్సిడీ, రూ.65వేలు బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణం రూ.4.95 లక్షలు అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నిరుద్యోగ గిరిజన యువతులు చిన్నతరహా పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా ఎదగాలన్నదే ఐటీడీఏ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ దేవిద్రాజు, జేడీఎం హరికృష్ణ, బానావత్ పుల్లమ్మ, మాలోత్ కరుణ, గౌస్య, చిట్టెమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# భక్త శబరికి స్మృత్యంజలి...

## -అపర భక్తురాలికి ఫల, పుష్పాదులతో ప్రత్యేక పూజలు

భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :

భద్రాచల రామయ్యకు ఆసర భక్తురాలైన మురికి ఘనంగా స్మృత్యంజలి ఘటించారు. పరమభక్తితో రామయ్యకు ఎంగిలి పండ్లను వినాయకపురంలో కోలాట, కొమ్ము నృత్యాలు, గిరిజన సాంప్రదాయంతో వైభవంగా కురి స్మృతియాత్రను వైభవంగా నిర్వహించారు. అయితే రామాలయంలో గిరిజనుల కోసం ముందస్తుగానే వసతి సదుపాయాలు పలురకాల పూలు, పండ్లు సమర్పించగా అర్చకులు స్వామివారి నిత్యకల్యాణాన్ని వైభవోపేతంగా జరిపించారు. గిరిజన పెద్దలను ఆలయ అర్చకులు ఈ సందర్భంగా సత్కరించారు. తొలుత శుర స్మృతియాత్రలో





సమర్పించి ఆయనను మెప్పించిన కురికి గిరిజనుల సమక్షంలో భద్రగిరి క్షేత్రంలో శనివారం వైభవంగా ఉత్సవం నిర్వహించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రతి ఏడాది ఆశ్వయుజ పౌర్ణమి నాడు మరి స్మృతి యాత్ర నిర్వహించడం ఆనవాయితీ 2018లో ప్రారంభమైన ఈ ఉత్సవాన్ని అదే రీతిలో కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది గిరిజనుల మధ్య ఈ ఉత్సవం నిర్వహించాలని ప్రస్తుత ఈవో రమాదేవి అశ్వారావుపేట మండలం కల్పించగా గిరిజనులు సాంప్రదాయబద్ధంగా స్వామివారికి పండ్లు, పూలను తీసుకువచ్చి అర్చకులు వేదమంత్రాల నడుమ వాటిని సమర్పించారు. అనంతరం వష్టా దిగువ ఉన్న తూము నర్సింహదాసు, భర్తరామదాసు విగ్రహాలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. మరి మాత విగ్రహానికి కూడా పూలు, పండ్లు, వస్త్రాలను సమర్పించారు. అనంతరం బేడా మండపంలో కొలువై ఉన్న స్వామివారి ఉత్సవవిగ్రహాలకు, శం విగ్రహాలకు గిరిజనులు భాగంగా రామాలయ మాడవీధుల్లో ఉత్సవమూర్తులను ఘనంగా ఊరేగించారు. ఈ యాత్రను భక్తులు తిలకించి పరవశించిపోయారు శబరి స్మృతియాత్రలో భాగంగా కూనవరం, వీఆర్పురం మధ్య మరి నదికి అర్చకులు పూజలు నిర్వహించి అక్కడే ఉన్న మంచి విగ్రహానికి నదీజలంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, గిరిజన పెద్దలు, గిరిజనులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు..

ప్రజా జ్యోతి అక్టోబర్ (17) జూలూరుపాడు :

జూలూరుపాడు మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాకు అర్చకులు



పంచామృతాలు అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి ప్రారంభించక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చీమకుర్తి కేశవరావు, పెండ్యాల విజయభాస్కర్, గుత్తా రమేష్ తోపాటుగా బాబా సేవకులు మహంకాళి గోపాలకృష్ణ, యాగంటి గణేష్, వెంకటేష్, వెంకటప్పయ్య, బాజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జుంకీలాల్

ప్రజా జ్యోతి అక్టోబర్ (17) జూలూరుపాడు :

జూలూరుపాడు మండల విద్యాశాఖ అధికారిగా బాణోత్ జుంకీలాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. విధుల్లో చేరిన మండల విద్యాశాఖ అధికారిని కార్యాలయ సిబ్బంది తోపాటుగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది నిరోషా, శ్రావణి, సీఆర్పీలు రమ, పద్మ, నరసింహారావు ఐఆర్పిలు సాంబశివరావు, శ్రీను లతోపాటుగా ఉపాధ్యాయ సంఘంల నాయకులు పాల్గొన్నారు..



# విధులంటే నిర్లక్ష్యమేలా!

**-అసలు విధుల పట్ల పట్టింపేది!**

**-వైద్య పరీక్షలు చేయకుండా నిర్లక్ష్యమా?**

**-రోగులపై అగ్రహధోరణి!**

**-ఉన్నతాధికారి సహకారం ఉందనే ధైర్యమా?**

ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:

పెట్టే వాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న కడుపు నిండా వడ్డీస్తాడనే నానుడి మాట సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ల్యాబ్ టెక్నీషియన్ విషయంలో నిజమనేది వాస్తవం. తన ఇస్తానుసారంగా విధులు వస్తాం... మాకు సమయపాలన లేదు.. ఇష్టమొచ్చినప్పుడు వస్తాం.. లేదంటే వెళ్తాము.. అనే ధోరణిలో వ్యవహరించడం పలు వివాదాలకు ఆజ్యం పోస్తుంది. దింతో సింగరేణి వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న ఓ కాంట్రాక్టు ఉద్యోగి విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విధుల్లో ఉండి మరల సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన ఆ కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ ఏదో మొక్కుబడిగా వచ్చామా .. వెళ్ళామా అన్న చందంగా మధ్యాహ్నం 12 గంటలకే ఇంటిదారి పడుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. అసలు ఆ కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ కు విధుల పట్ల పట్టింపు ఉందా అనే ప్రశ్నలు సైతం ఉత్పన్నమవుతున్నాయి. వైద్యశాలకు పలు ఆరోగ్య సమస్యలతో వచ్చే కార్మికులు, మాజీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు పలువురు బహిరంగంగా పేర్కొంటున్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయాల్సిన ఓ కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని పలువురు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. పైగా వివిధ రకాల పరీక్షల కోసం ల్యాబ్ కు వెళ్ళిన క్రమంలో వారిపై ఆగ్రహ ధోరణితో మాట్లాడుతున్నట్లు, ఇది ఏమిటని ప్రశ్నించిన వారినే బెదిరింపులకు సైతం పాల్పడుడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎదో పరోక్షంగా ఓ ఉన్నత స్థాయి అధికారి ఎవరో ఆ ల్యాబ్ టెక్నీషియన్ సహకారం ఉందనే ఆపవాదు ఉంది. పైగా తాను వైద్యశాలకు వచ్చినప్పుడే వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని, ఆ తర్వాతనే సదరు పరీక్షల రిపోర్ట్ వస్తుందని హుకుం జారీ చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఒకవేళ ఆ ల్యాబ్ టెక్నీషియన్ మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇంటికి వెళ్ళాక మరుసటి రోజు సెలవు వచ్చిందంటే ఇక వారు వచ్చేంత వరకు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలా కాంట్రాక్టు ఉద్యోగి ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న కనీసం ఆ వృత్తికి న్యాయం చేయాల్సిన కనీస బాధ్యత లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆ కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ పై సింగరేణి సి అండ్ యండి గారూ జర దృష్టి సారించి మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమయానికి విధులకు వచ్చి, వెళ్లేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# కొమరం భీం ఆశయసాధనకు కృషిచేయాలి.

## -ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :

గిరిజనుల ఆరాధ్యదైవం కొమరం భీం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజనుల ముద్దుబిడ్డ కొమరం భీం 84వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పీవో పూలమాల వేసి నివాళులర్పించారు. గిరిజనులకు చెందాల్సిన హక్కుల సాధన కోసం జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం ప్రభుత్వంతో పోరాడి అసువులు బాసిన పోరాట విప్లవయోదుడు కొమరం భీం అని కొనియాడారు. నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి అడవిబిడ్డల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు కొమరం భీం అని ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని, గిరిజన హక్కుల కోసం పోరాడిన కొమరం భీంను స్ఫూర్తిగా తీసుకుని ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే గిరిజనులకు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించి మంచిపేరు తెచ్చుకోవాలని అధికారులకు




సూచించారు.

వాల్మీకి జయంతి వేడుకల్లో..

ఐటీడీఏ సమావేశ మందిరంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలను ఐటీడీఏ పీవో రాహుల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భద్రాద్రి రాముడు నడయాడిన ప్రదేశంలో పనిచేస్తున్న మనం ఆయన చరిత్రను రామాయణంగా మలిచిన వాల్మీకి జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పక్షి శ్లోకం చూసి జాలువారిన శ్లోకంతో మహాకవిగా రూపుదాల్చి అద్భుతమైన రామాయణ మహాకావ్యాన్ని లిఖించి అందరిగుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, డీడీ మణెమ్మ, ఏవో రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయకుమార్, అగ్రికల్చర్ ఏడీ భాస్కర్, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఎస్ఎసీ రవీంద్రనాథ్, డీటీఆర్వోఎఫ్ఆర్ లక్ష్మినారాయణ, పీపీజీటీ అధికారి మణిధర్, ఏసీఎంవో రమణయ్య, జీసీడీవో అలివేలు మంగతాయారు, డీఎస్వో ప్రభాకర్రావు, జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.



## నవంబర్07 స్టాక్ స్ప్లిట్ రికార్డ్ డేట్‌గా నిర్ణయించిన హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్

సోమాజిగూడ,అక్టోబర్17(ప్రజాజ్యోతి) : ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టు సేవలలో అగ్రగామిగా ఉన్న హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (హెచ్‌ఎంపిఎల్) వాటాదారులచే ఆమోదించబడిన కంపెనీ ఎజిఎంలో దాని స్టాక్ స్ప్లిట్‌ను నవంబర్ 7గా నిర్ణయించినట్లు ప్రకటించిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వ్యాపారాల సమ్మేళనాలను మిళితం చేసే ఉద్దేశ్యంతో హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌తో స్వేర్ పోర్ట్ షిప్‌యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ విలీనానికి తమ బోర్డు ఇన్ ప్రిన్సిపల్ ఆమోదం ఇచ్చిందని కంపెనీ ముందుగా ప్రకటించిందని పేర్కొన్నారు. షేర్‌హోల్డర్లు, రుణదాతలు, స్టాక్ ఎక్స్ఛేంజ్, అన్ని ఇతర చట్టబద్ధమైన వర్తించే అధికారుల ఆమోదానికి లోబడి, వాటాదారులందరికీ మెరుగైన ఆసక్తికి అనుగుణంగా స్టాక్ స్ప్లిట్ రికార్డ్ చేసిందని పేర్కొన్నారు. ఇటీవల కంపెనీ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి వర్క్ ఆర్డర్‌ను పొందినదని, కర్ణాటక రాష్ట్రంలోని ఎన్ హెచ్218 బీజాపూర్ హుబ్లీ విభాగంలో 4.40 నుండి 56.00 వరకు రూ.2.59 కోట్లు అవార్డు పొందిన ప్రాజెక్ట్ ఆర్డర్ అందుకుందని పేర్కొన్నారు. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలలో ముందంజలో ఉందని, దేశ నిర్మాణ ప్రక్రియలో పెరుగుతున్న డిమాండ్‌కు ప్రతిస్పందిస్తూ హెచ్‌ఎంపిఎల్ పరిశ్రమలో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

## ఈశ్వరి హెల్త్‌కేర్‌లో సుదర్శన్ ఫార్మా 51శాతం వాటా

– వాటా కొనుగోలును ఆమోదించిన సుదర్శన్ ఫార్మా బోర్డు

బంజారాహిల్స్,అక్టోబర్17(ప్రజాజ్యోతి) : కెమికల్ ఫార్మాస్యూటికల్ వ్యాపార రంగంలో ప్రముఖమైన సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్ చెల్లించిన 51శాతం ఈశ్వరి హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ 2,09,100 ఈక్విటీ–షేర్‌లను కొనుగోలు చేయడానికి బోర్డు ఆమోదించినట్లు ప్రకటించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈశ్వరీ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యుత్తమ సేవలు, వినియోగదారుస్నేహపూర్వక అత్యాధునిక హెల్త్‌కేర్ డిస్పోజబుల్స్ పరికరాలను పోటీ ధరలకు అందించడం ద్వారా ప్రపంచ మార్కెట్‌కు సేవలందించేందుకు అంకితమైన ప్రగతిశీల వినూత్న సంస్థ అని, ఈశ్వరీ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ కస్టమర్ల అవసరాలను మరింత సమర్థవంతంగా తీర్చడానికి ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అందిస్తుందని పేర్కొన్నారు. ఇతర విభిన్న ఉత్పత్తులు కొత్త అనుబంధ సంస్థ సుదర్శన్ మావెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ను చేర్చిందని, అనుబంధ సంస్థ ప్రధాన లక్ష్యం అన్ని రకాల ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, ఆయుర్వేద ఆహార సప్లిమెంట్ ఉత్పత్తులను తయారు చేయడం, రూపొందించడం, ప్రాసెస్ చేయడం, అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం, దిగుమతి చేయడం, ఎగుమతి చేయడం అని పేర్కొన్నారు.

## ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ మార్కెట్ విస్తరణ

– సంస్థల స్వాధీనం ప్రతిపాదనను ఆమోదించిన బోర్డు
– పెనుమాక వెంకట రమేష్ అదనపు డైరెక్టరుగా నియామకం

సోమాజిగూడ,అక్టోబర్17(ప్రజాజ్యోతి) : ఎల్‌ఈడీ వీడియో డిస్ప్లేలకు గ్లోబల్ లీడర్ అయిన మైక్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మార్కెట్ విస్తరణను గమ్యంగా పెట్టుకుని సంబంధిత వ్యాపారాల్లో ఉన్న సంస్థల స్వాధీన ప్రతిపాదనను బోర్డు ఆమోదించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. తద్వారా కొత్త మార్కెట్ సాంకేతిక పరిజ్ఞానాలకు అవకాశాలను పొందాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. పెనుమాక వెంకట రమేష్ ని 5 సంవత్సరాల కాలానికి నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ క్యాటగిరీలో అదనపు డైరెక్టరుగా నియమించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందని, సభ్యుల ఆమోదానికి ఇది లోబడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, కార్పొరేట్ సంస్థల్లో 40 సంవత్సరాల పైగా పివి రమేష్ అనుభవం కలిగి ఉన్నారని, ఆయన రీల్ కంపెనీ కు ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసినప్పుడు సంస్థ లాభదాయకతను రెండింతలు చేశారని, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల అభివృద్ధికి గణనీయంగా సహకరించారని పేర్కొన్నారు. తాజాగా, మైక్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మల్దా డివిజన్, తూర్పు రైల్వే జోన్ నుండి అభైపూర్ స్టేషన్లో సిఐబి అందించడానికి ఆమోద లేఖను పొందిందని, జూన్ 2024 త్రైమాసికంలో సంస్థ 1071.46 లక్షల రూపాయల ఆదాయంతో 53శాతం వృద్ధిని సాధించిందని పేర్కొన్నారు.

## రికార్డు స్థాయిలో సెలికార్ గాడ్జెట్స్ ఆదాయ వృద్ధి

ఆర్థిక సంవత్సరం25లో 103శాతం అర్ధవార్షిక ఆదాయం

ఖైరతాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి) : భారతదేశంలో వేగంగా వృద్ధి చెందుతున్న వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్‌లలో ఒకటైన సెలికార్ గాడ్జెట్స్ లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం25 తొలి అర్ధ భాగంలో అత్యధిక ఆదాయాన్ని సాధించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినూత్న, అధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులను అందించడం ద్వారా వినియోగదారుల విశ్వాసం పొందిన సెలికార్, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ టీవీలు, హోం అండ్ కిచెన్ ఉపకరణాలు వంటి విస్తృత ఉత్పత్తి శ్రేణిని కలిగి ఉందన్నారు. ఇటీవల సెలికార్ కొత్త ఉత్పత్తులు వంటి మిక్సర్ గ్రైండర్లు, సౌండ్బార్లు, వాషింగ్ మెషీన్‌లను ప్రవేశపెట్టి, వాటి ద్వారా విక్రయాలు గణనీయంగా పెరిగాయి. కంపెనీ త్వరలో వాటర్ డిస్పెన్సర్లు, ఎయిర్ ఫ్రయర్లు, పూర్తి ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్‌లను ప్రారంభించనుందని పేర్కొన్నారు. సెలికార్ విజయానికి అంతర్జాతీయ, దేశీయంగా బలమైన భాగస్వామ్యాలు కూడా సహకరించాయని, కంపెనీ 5 ఎక్స్‌క్లూజివ్ ఎక్స్‌పీరియెన్స్ స్టోర్‌లను ప్రారంభించి, ఫోన్ వాలే, హలో మొబైల్ వంటి రిటైల్ ఛానెల్స్ ద్వారా విస్తరించిందని, ఈ–కామర్స్ విభాగంలో, ఫ్లిప్‌కార్ట్, క్రెడ్‌తో భాగస్వామ్యాలు అందుబాటును మరింత పెంచాయని పేర్కొన్నారు. వినూత్నతకు ప్రాధాన్యం ఇస్తూ, వినియోగదారుల కోసం అత్యుత్తమ నాణ్యత ఉత్పత్తులను అందించేందుకు కట్టుబడి ఉన్నామని మేనేజింగ్ డైరెక్టర్ రవి అగర్వాల్ వివరించారు.

# జిల్లా గ్రంథాలయం పేరు ప్రతిష్టలకు నిలయం

– ప్రతిష్టను కొనసాగించేలా పని చేయాలి: రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి): జిల్లా గ్రంథాలయం పేరు ప్రతిష్టలకు నిలయమని, అట్టి పేరును కంటిన్యూ చేస్తూ ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారము అంబేద్కర్ భవనము లో నిర్వహించిన నూతన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి స్పీకర్ ముఖ్య అతిదిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన యస్ రాజేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయం మేరకుగ్రంథాలయ చైర్మెన్ గా నియమించడం జరిగిందన్నారు. చాల గొప్ప వారు గ్రంథాలయ చైర్మెన్ లుగా పనిచేశారు. విద్యకు నిలయం వికారాబాద్ జిల్లా పెట్టింది పేరని, జిల్లా గ్రంథాలయ పేరు ప్రతిష్టలను కంటిన్యూ చేస్తూ ముందుకు వెళ్ళాలని, ముఖ్య మంత్రి జిల్లా కు సంబంధించి నిధులు తీసుకురండి సహకార మందిస్తామన్నారు. నిరుద్యోగులకు ఎలాంటి నిరాశ కలుగకుండా వారికీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న వారికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు. గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమి ఎంత కావాలో ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని, గ్రంథాలయ సేవలు అన్ని గ్రామాలకు తీసుకువెళ్ళే విధంగా పని చేయాల్సిందిగా కోరారు. తెలంగాణా రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన ప్రాంతం ప్రతి గ్రామం లో ప్రతి పేదవారి అందరికి గ్రంథాలయ సేవలు అందుబాటులో ఉండే విదంగా చూడాలన్నారు. తను లైబ్రరి లో చదివానని గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్బంగా నూతన చైర్మెన్ కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ తను లైబ్రరి లో చదివానని, ప్రశాంత వాతావరణంలో అన్ని పుస్తకాలు చదివే వీలు ఉంటుందని, ఉన్నత స్థానం చేరుకోవచ్చని అన్నారు అందరు గ్రంథాలయ పుస్తకాలు చదవాలని, కొత్త పుస్తకాలు, కొత్త భావాలతో యువతకు సందేశమిచ్చే విధంగా ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో పరిగి, తాండూరు శాసనసభ్యులు టి రాంమోహన్ రెడ్డి, బి మనోహార్ రెడ్డి, వైశ్య ఫెడరేషన్ చైర్మన్ కల్వ సుజాత, అదనపు కల్లెక్టర్ లింగ్యా నాయక్, మున్సిపల్ చైర్మన్ చిగుల్లపల్లి మంజుల రమేశ్, ఆర్ డి ఓ వసుచంద్ర ,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 12 గ్రామాలు 350 కు టుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు

**ఇందుకు కలెక్టర్ సర్వే నిర్వ హించి నివేదిక సమర్పించాలి**
**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క**
**జోడేఘాట్ లో ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి**
**సాంప్రదాయ పద్ధతిలో పూజలు**
**పోరాటయోధుడికి ఘనంగా నివాళి**







ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడతగా 12 గ్రామాల లో 350 కుటుంబాలకు ఇంది రమ్మ ఇళ్ళను అందజేయనున్న ట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తెలిపా రు. ఆదివాసి గిరిజనుల ఆరా ధ్య దైవం, జల్ జంగల్ జమీన్ కోసం ఉద్యమించి అమరుడైన కొమరం భీం వర్ధంతిని ఆయన స్వగ్రామంలో జోడేఘాట్ లో గు రువారం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజర య్యారు.సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి పోరాట యోధుడికి మంత్రి సీతక్క ఘ ఽనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయితి, గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీత క్క దనసరి అనసూయ మాట్లా డుతూ మన పోరాట యోధు డు, హక్కుల నేత, మనకు ఆ త్మ గౌరవాన్ని, ఆదివాసి జాతు లకు అస్తిత్వాన్ని కలిగించిన మహా త్యాగం చేసినటువంటి కొమురంభీం యొక్క 84 వ వ ర్ధంతి సందర్భంగా జోడేఘాట్ కి వచ్చినటువంటి మంత్రి సీతక్క అందరికి రాంరాం తెలుపుతూ కొమురంభీం లేకపోతే మన మందరం ఇక్కడికి వచ్చేవార మే కాదని, వారి యొక్క పోరా టం, త్యాగ ఫలితంగా ఎక్కడో ఉన్న హేమన్ డార్ఫ్ ఈ ప్రాం తానికి వచ్చి , ఈ ప్రాంత ప్రజల కష్టాలను, ఇబ్బందులను ఒక నివేదిక రూపంలో రిసెర్చ్ చేసి ఆనాటి ప్రభుత్వానికి అందిస్తే నెహ్రూ, ప్రభుత్వం లో అంబేద్క ర్ ద్వారా రాజ్యాంగాన్ని రచింప జేసి , 5వ షెడ్యూల్ గాని, 1/7 0 గాని, ఐటిడిఏ లు గాని, పేసా గాని ఇలా అనేక రకాల జీఓలు, చట్టాలకు రూపకల్పన జరగడా నికి, పోడు భూముల చట్టం రా వడానికి కోమురం భీమ్ పోరా టమే నాటి ప్రభుత్వం తీసుకు న్న నిర్ణయాలని సీతక్క అన్నా రు. ఈ పోరాటాలన్ని జల్ జంగి ల్ జమీన్, నీళ్లు, నిధులు, ని యామకాలు, మన హక్కుల కోసమేనని ఈ సందర్భంగా తెలిపారు. ఇంతకు ముందు ఐటిడిఏ లు ఎంతో కళకళ లాడుతుండేవని, ఇప్పుడు నిధులు లేక నిర్వీర్యమవుతు న్నాయని అన్నారు. ఇక్కడి స మస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందనీ వారు సానుకూలంగా స్పందిం చి త్వరలో సమావేశాలు ఏర్పా టు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి ఉద్యో గాలు కల్పించడం జరుగుతుం దని తెలిపారు. 12 గ్రామాలు 350 కుటుంబాలకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరు గుతుందని త్వరగా సర్వే నిర్వ హించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రె ను ఆదే శించారు. జోడేఘాట్, కొము రంభీం ప్రాజెక్టు టూరిజం ప్లేస్ గా చారిత్రాత్మక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. జి ల్లా పాలనాధికారి మాట్లాడు తూ కొమురం భీమ్ ఆశయా లను కొనసాగించాలని, ఆయ న అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఉట్నూరు ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా గోండు భాష లో మాట్లాడి ఐటీడీఏ ఆధ్వర్యం లో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎం పి గోడం నగేష్, ఎమ్మెల్సీ దండె విఠల్ ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, తదిత రులు మాట్లాడుతూ కొమురం భీమ్ పోరాటాలను,త్యాగాలను గుర్తు చేసుకొని వారి అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాల ని, అలాగే విద్య, వైద్యం, రహ దారులు, సమస్యల పరిష్కారా నికి తమవంతు సహాయ సహ కారాలు అందిస్తామని, సిఎం దృష్టికి తీసుకు వెళతామని ఆ న్నారు. ఈ సందర్భంగా కొము రం భీం పై రాసిన పాటను సీత క్క ఆవిష్కరించారు.

# నేడే ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 11 ప్రారంభం

– బంజారాహిల్స్ లో ఘనంగా ప్రో కబడ్డీ ప్రారంభోత్సవ వేడుక

బంజారాహిల్స్,అక్టోబర్17(ప్రజాజ్యోతి) : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి జిఎంసిబి ఇండోర్ స్టేడియంలో తెలుగు టైటాన్స్ బెంగళూరు బుల్స్ జట్ల మధ్య జరిగే ఉత్కంఠభరితమైన ఓపెనర్‌తో ప్రో కబడ్డీ లీగ్ 18అక్టోబర్ శుక్రవారం ప్రారంభమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం కొత్త సీజన్‌ను పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని హయత్ ప్లేస్‌లో ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మషాల్ స్పోర్ట్స్‌లో పికెఎల్ లీగ్ కమీషనర్ అండ్ హెడ్ ఆఫ్ స్పోర్ట్స్ లీగ్, అనుపమ్ గోస్వామి, టీమ్ కెప్టెన్‌లు పవన్ సెహ్రావత్ (తెలుగు టైటాన్స్) పర్దీప్ నర్వాల్ (బెంగళూరు బుల్స్)తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీగ్ కమీషనర్ అనుపమ్ గోస్వామి, ప్రో కబడ్డీ లీగ్ తెలుగు టైటాన్స్ కెప్టెన్ పవన్ సెహ్రావత్, బెంగళూరు బుల్స్ కెప్టెన్ పర్దీప్ నర్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. కొత్త సీజన్ గురించి తమ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ముంబైలో జరిగిన వేలంలో ఎనిమిది మంది ఆటగాళ్లు రూ.1కోటికి పైగా అమ్ముడవడంతో పికెఎల్ 11 కోసం సన్నాహాలు చారిత్రాత్మక నోట్‌లో ప్రారంభమయ్యాయి. పవన్ పర్దీప్ శుక్రవారం మ్యాచ్ లోకి వెళ్లిన తర్వాత, రాత్రి జరిగే రెండవ మ్యాచ్ యు ముంబా యొక్క సునీల్ కుమార్ రూ.1.015కోట్లకు కొనుగోలు చేయబడిన పికెఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన భారతీయ డిఫెండర్ నవీన్ కుమార్ దబాంగ్ ఢిల్లీ కెసిపై పోరాడుతారని తెలిపారు. మెటాతో మా భాగస్వామ్యం ఫలితంగా పికెఎల్ కెప్టెన్‌లు ప్రముఖ బృందంతో



ప్రదర్శన మ్యాచ్ నిర్వహించడం అత్యంత ఉత్తేజకరమైన క్షణాలలో ఒకటిగా పేర్కొన్నారు. ఈసారి పికెఎల్ త్రీ సిటీ ఫార్మాట్‌కి తిరిగి వస్తుందని, 2024 ఎడిషన్ జిఎంసిబి ఇండోర్ స్టేడియం గచ్చిబౌలిలో అక్టోబరు 18 నుండి నవంబర్ 9 వరకు జరుగుతుందని పేర్కొన్నారు.

# వాల్మీకి జయంతి జాతి గుర్తించుకునే దినం

– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి): వాల్మీకి జయంతిని జాతి గుర్తుంచుకోవాల్సిన దినమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ హాలులో జిల్లా





వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ముఖ్యఅతిథిలు గా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్ర ఫటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజు, ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని,ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి అన్నారు. వాల్మీకి ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్ధమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి అభివృద్ధి అధికారి మల్లేశం, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి , జిల్లా వెనుకబడిన తరగతుల అసిస్టెంట్ అధికారి భీమ్ రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్ రిజర్వేషన్ కాలవ్యవధిలో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

మార్పులు చేసింది. నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే, ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ.. అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధన వర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్ , గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పు లేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టికెట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా.. ఇందులోనూ ఎలాంటి మార్పు లేదు. ఇదిలా ఉంటే, గతంలోనూ రైల్వే ముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే.. తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ షేరు విలువ 2 శాతం మేర క్షీణించి రూ.873 వద్ద ట్రేడవుతోంది. గడువు కుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సీటీసీకి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

## టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత

మొదటిపేజీ తరువాయి..

లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించినప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్.. ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్... వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులోభాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతేడాదిలో మరో 10వేల మందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలాఉండగా.. టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్ (ఎనిబి), సిస్కో (అతిబఇనీ), ఐబీఐ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967